ప్రజాశక్తి

శనివారం 13 ఏప్రిల్ 2024 8 పేజీలు





శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

పసిడి పరుగులు

పది గ్రాములు రూ.74 ఏలు | ఎన్నికల వేళ బంగారు పైపైకి

మధ్యతరగతి జీవుల మనోవేధన

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

బంగారం బడా వ్యక్తులకు ఒక మార్కెట్ లాంటిది. బంగారంపై పెట్టుబడి పెడితే భారీ ఆదాయాలు వస్తాయని వ్యాపార వేత్తలు ఆశపడతారు. శుభకార్యాలయాలకు బంగారు కీలకంగా మారింది. నిరుపేద అయినా మధ్య తరగతి, బడాబాబులు అందరూ వివాహాలు, ఇతర సందర్భాల్లో ఆడ పిల్లలకు భారీ మొత్తంలో కొనుగోలు చేస్తున్నారు. కొద్ది రోజుల వరకు సాధారణ స్థితిలోని బంగారు ఇప్పుడు పై పైకి ఎగబాకుతుంది. రష్యా, ఉక్రెయిన్ విప్లవం విదేశాల నుంచి దేశంలోకి దిగుమతులు తగ్గడంతో కొన్ని కారణాలు చెబుతున్నారు. దేశంలో ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎక్కడికక్కడ పోలీసులు తనిఖీలు చేయడం బంగారం పట్టుకొని సీజ్ చేయడం వంటి కారణాలతో కొందరు వ్యాపారులు తెచ్చుకోవడానికి ఆందోళన చెందుతున్నారు. ముంబయ్ నుంచి .దక్షిణ భారత దేశానికి అవసరమైన బంగారు చెన్నయ్‌కు వస్తుంది. చెన్నయ్ నుంచి ఎపి, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు పంపిణీ చేస్తారు. ఎన్నికల నేపథ్యంలో వ్యాపారులు దాడులకు భయపడి బంగారు కొనుగోలు చేయడంలేదని తెలుస్తుంది. ధరలు పెరగడానికి ఇదొక కారణంగా చెబుతున్నారు. దీంతో శుక్రవారం గ్రాము బంగారం రూ.6917లు పలికింది.సవర రూ.55,336, పది గ్రాములు 24క్యారెక్టర్ బంగారం ధర ఏకంగా రూ.74వేలకు చేరింది. 916బంగారం ధర రూ.69,170 పలికింది. వెండి గ్రాము రూ.88.20 రూపాయులు ఈధరలతో మార్కెట్ ఢీలా పడుతుంది. డబ్బు నిల్వ ఉన్నవారు సాధారణ రోజుల్లో బంగారు కొనిపెట్టుకుంటారు. ప్రస్తుతం ఉన్న ధరలతో ఎవరు బంగారం వైపు చూడడంలేదు. దీంతో వివాహాల ముహూర్తాలు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న ధరలతో బంగారం కొనడానికి పేద, మధ్యతరగతి ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఏడాది క్రితం సవరు రూ.46వేలు కొనుగోలు చేసిన వారు

▶ 2లో

పసిడి
కొన్ని రోజులుగా పరుగులు పెడుతోంది. రష్యా, ఉక్రేయన్ యుద్ధం విదేశాల నుంచి బంగారు దిగుమతి తగ్గడం. దేశంలో ఎన్నికల వేళ నిఘా ఎక్కువ కావడంతో బంగారు రేట్లు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి.ఏకంగా పది గ్రాములు 24క్యారెక్టర్లు బంగారం శుక్రవారం రూ.74వేలకు పెరిగింది.జనం బంగారం మాటెత్తితేనే గగ్గోలు పెడుతున్నారు. ఇప్పట్లో ధరలు తగ్గే పరిస్థితి కనిపించడంలేదు. రానున్న రోజుల్లో మరింత రేట్లు పెరిగే అవకాశం కనిపిస్తుంది.

ప్రజా సమస్యలపై ఉద్యమించే

సిపిఎం అభ్యర్థిని గెలిపించండి..

నగర నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి తొత్తుగా, పొత్తుగా వ్యవహరిస్తున్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలను ఓడించి అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడే సిపిఎంను ఆదరించాలని ఆ పార్టీ నెల్లూరు నగర నియోజ కవర్గ అభ్యర్థి మూలం రమేష్ ప్రజలను కోరారు. శుక్రవారం 3,4 డివిజన్ల పరిధిలోని రాజీవ్ గాంధీ కాలనీ, మధురా నగర్, గాండ్ల వీధి, జాకీర్ హుస్సేన్ నగర్ ప్రాంతాలలో లో సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార చేపట్టారు. ఇండియా కూటమి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన మూలం రమేష్ మీడియాతో మాట్లాడారు. పెన్నా నదికి సమీపంలో ఉన్నప్పటికీ కలుషిత నీరు సరఫరా అవుతున్న నేపథ్యంలో ఇటీవల ప్రజలు అనారోగ్యానికి ఆస్పత్రి పాలయ్యారన్నారు. ప్రభుత్వం స్పందించి కార్పోరేషన్ నుంచి సురక్షితమైన నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వరదలు సంభవించిన సమయంలో కలిగే నష్టాన్ని అధిగమించేందుకు పెన్నా నది ప్రాంతంలో రివెట్‌మెంట్ (రక్షణ గోడ) నిర్మించి ప్రజల ఆస్థులను కాపాడేందుకు ఈ ప్రభుత్వం కనీస భాద్యతగా తీసుకొని నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఆ ప్రాంతంలో డ్రెయినేజీ సౌకర్యం అస్థవ్యస్థంగా ఉండటంతో దోమలు స్వైరవిహారం చేస్తూ ప్రజలపై దాడి చేసి అనారోగ్యానికి గురు చేస్తున్నాయన్నారు.

▶ 2లో



ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

బాలికలదే హవా..!

-ఇంటర్ ఫలితాలు విడుదల
-ఉత్తీర్ణత 69 శాతం
-జిల్లాకు 8వ స్థానం

ప్రజాశక్తి-నెల్లూరు

మార్చి 2024లో జరిగిన ఇంటర్ ఫలితాలను ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి సౌరభ్ గౌర్ శుక్రవారం తాడేపల్లిలోని బోర్డు కార్యాలయంలో విడుదల చేశారు. జిల్లాలో 24,620 మందికి విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 17,100 మంది ఉత్తీర్ణుల య్యారు. 69 శాతంతో రాష్ట్రంలో జిల్లా 8వ స్థానంలో నిలిచింది. గత ఏడాదితో పోలీస్తే ఇది 4 శాతం ఎక్కువ. రెండో ఏడాది

▶ 2లో



మద్యం అమ్మకాలతో రూ. లక్షల కోట్లు స్వాహా

▶ 7లో

నీటి సమస్యను పరిష్కరించాలని వినతి

▶ 5లో

దళితుల సాగు భూమిని ఇళ్లస్థలాలకు కేటాయించొద్దు

▶ 8లో

పోలీసుల విస్తృత తనిఖీలు

రూ 6.31లక్షల నగదు స్వాధీనం - 249 మద్యం బాటిళ్లు సీజ్

ప్రజాశక్తి-నెల్లూరు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అక్రమ రవాణాను అరి కట్టేందుకు ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. జిల్లాలోకి ప్రవేశించే అన్ని మార్గాలలో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం, నాటు సారా, గంజాయి మొదలగు ఇతర అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసు కుంటున్నారు. ఈ క్రమంలో శుక్రవారం తగిన రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంతపేట పరిధిలో రూ.1,03,000/-, మనుబోలు పరిధిలో రూ..2,10,00/-, చేజర్ల పరిధిలో రూ.1,70,000/-, సంగం పరిధిలో రూ.1,48,000/- నగదు స్వాధీనం చేసుకున్నారు. పేకాట స్థావరంపై దాడులు చేసి కలువాయి పరిధిలో నలుగురుని అదుపులోకి తీసుకొని నగదు రూ..3400/- స్వాధీనం చేసుకున్నారు. చిన్నబజార్ పరిధిలో 18, మర్రిపాడు-22, వికె పాడు-9, కావలి 2 టౌన్ -7 ఎస్ఈబి-182, మొత్తం బాటిల్స్-249 మద్యం బాటిల్స్ లను సీజ్ చేసినట్లు తెలిపారు.

టిడిపికి జై కొట్టిన వలంటీర్లు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కోవూరు నియోజకవర్గానికి సంబంధించి 40 మంది వలంటీర్ల రాజీనామా చేసి వేమిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా టీడీపీలో చేరారు. చంద్రబాబు నాయుడుతోనే అభివృద్ధి, వాలంటీర్ల సంక్షేమం సాధ్యమని వెల్లడి జిల్లాలో సంచలనం నమోదైంది. వలంటీర్లు కూడా తెలుగుదేశం పార్టీకి జై కొట్టడం జిల్లా రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. కోవూరు నియోజకవర్గానికి చెందిన దాదాపు 40 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఐదు వేల జీతంలో బండి నెట్టుకొస్తున్న వా లంటీర్లు.. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సమక్షంలో పనిచేసేందుకు సిద్ధం అయ్యారు. నెల్లూరు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డిల ఆధ్వర్యంలో

▶ 2లో



మీడియాతో మాట్లాడుతున్న వేమిరెడ్డి దంపతులు

18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

ర్యాలీలకు అనుమతి తప్పనిసరి - కలెక్టర్ ఎం . హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు

ఈనెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభవుతుందని, 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోగాఆ ప్రక్రియ పూర్తవుతుందని కలెక్టర్ హరి నారాయణన్ చెప్పారు. శుక్రవారం ఎస్ ఆర్ శంకరన్ విసి హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీకి సంబంధిత ఆర్వో కార్యాలయం, లోక్‌సభకు కలెక్టరేట్‌లో ఆర్ఒ కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేయాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతి నిధులందరూ ఎన్నికల సంఘం నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేసేందుకు సహకరించాలని కోరారు. నామినేషన్లు దాఖలు చేసే సమయంలో ఆర్వో కార్యాల యం గేటు నుంచి 100 లోపు వరకు మాత్రమే వాహనాలను అనుమతి వుంటుందని, 100 మీటర్ల దాటితే మూడు వాహనాలకు అనుమతి వుంటుందని, గేటు నుంచి అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే అనుమతి వుంటుందని కలెక్టర్ చెప్పారు. ఇప్పుడు తీసుకున్న వాహనాలకు అనుమతులన్నీ ఈనెల 17 సాయంత్రంతో ముగుస్తాయని, 18 నుంచి పార్టీ అధ్యక్షుడికి మాత్రమే ఒక వాహనానికి అనుమతి వుంటుందన్నారు. ప్రచారంలో వినియోగించే వాహనాలకు కూడా అనుమతులు విధిగా తీసుకోవాలన్నారు.

▶ 2లో



రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

సిపిఎం అభ్యర్థిని గెలిపించండి..!

(మొదటి పేజీ తరువాయి)

దోమ కాటుకు గురికాకుండా ఉండేందుకు ఈ ప్రాంతంలో ప్రతి ఇళ్లు నెలకు వెయ్యి రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దోమల నివారణ చర్యలతోపాటు శానిటేషన్ కార్యక్రమాలు ఒక క్రమపద్ధతిలో నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణ సంస్కరణల పేరుతో ఇంటి పన్ను పెంపు, వాటర్ ఛార్జీలు పెంపుదల, చివరకు చెత్త పన్ను విధించడం ప్రజలపై ఆర్థిక భారాలు మోపడం సరికాదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విభజన హామీలను అనుసరించి ప్రత్యేక హెూదా ప్రకటించకుండా ద్రోహం చేసిందన్నారు. ఎన్నికల సమయంలో నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి నిరుపేద బ్యాంకు ఖాతాలో రూ. డీజల్, పెట్రోల్ ధరలు పెంచి సామాన్య మద్యతరగతి ప్రజలపై భారాలు మోపిందన్నారు. ధరలు తగ్గించేందుకు, నిరుద్యోగ సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తాము అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగ నియామకాలు చేపట్టి నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైయివేటీకరణ చేసి లక్షలాధజ మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కాలరాసిందన్నారు.జిల్లాలోని పోర్టును కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టిందని, రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేసిందన్నారు.ఆ నాడు ప్రజలు , కార్మికులు, రాజకీయ నాయకులు పోరాటాలు చేసి సాధించుకున్న విశాఖ ఉక్కును నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు దారాదత్తం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించేందుకు వామపక్షపార్టీలు ఒక అడుగు ముందుకు వేసి ప్రజలను, కార్మికులను, కర్షకులను చైతన్య పరిచి పోరాటం చేశాయన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక వర్గాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి నిరంతరం ఉద్యమాలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న సిపిఎం పార్టీ ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్షత్రంపై ఓట్లు వెసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మన్నూరు భాస్కరయ్య, నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నాయకులు జి. నాగేశ్వరరావు, టి.వి.వి ప్రసాద్, షేక్ మస్తాన్బీ, బి.పి. నరసింహ, నగర కమిటీ సభ్యులు చిరంజీవి, ఏమేలు, నాయకులు రఫీ, రియాజ్, రాంబాబు, చిరంజీవి, రావుఫ్ అహ్మద్ బాషా, శంకరయ్య, శ్రీకాంత్, రామ్మోహన్ ఉన్నారు.

18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ పార్టీలకు నూతన నామినేషన్ పత్రాలను అందజేశామని, వీటిని క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి తప్పులు, పొరపాట్లు లేకుండా పూర్తిచేయాలని సూచించారు. నామినేషన్‌లో ఎటువంటి ఖాళీలు వుండకూడదన్నారు. ఫామ్--ఎ, ఫామ్--బి పత్రాలను ఇంకుతో మాత్రమే సంతకం చేసి అందించాలన్నారు. లేటెస్ట్ అఫిడవిడ్ ఫామ్--26, లేటెస్ట్ నామినేషన్ పత్రాలను మాత్రమే వినియోగించాలన్నారు. ఇంటింటి ప్రచారానికి ఎటువంటి అనుమతలు అవసరం లేదని, అయితే ప్రచారం చేసే ప్రాంతం, ప్రచార సమయం మొదల్కైన వివరాలను మాత్రం సంబంధిత ఆర్వో కార్యాలయం, పోలీసుస్టేషన్‌లో సమాచారం మాత్రం తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. భారీ ర్యాలీలు, సభలు, ప్రచారాలకు ముందస్తుగానే సంబంధిత ఆర్వో వద్ద అనుమతి తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత విమర్శలతో పాటు కుల,మతాల ప్రస్తావన లేకుండా ప్రచారం చేసుకోవాలని సూచించారు. డిఆర్ఓ లవన్న, ఈవీఎం నోడల్ అధికారి పద్మాదేవి, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైయస్సార్సీపి నుంచి మురళీధర్ రెడ్డి, జి నారాయణ, టిడిపి నుంచి రసూల్, సురేంద్రబాబు, బిజెపి నుంచి శ్రీనివాస్, సిపిఎం నుంచి అజయ్ కుమార్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, కలెక్టరేట్ ఏవో మధుసూదనశర్మ, ఎన్నికల విభాగం అధికారులు ఆషర్, అశోక్ పాల్గొన్నారు.

టిడిపికి జై కొట్టిన వలంటీర్లు

(మొదటి పేజీ తరువాయి)

టీడీపీలో చేరారు. వారికి వేమిరెడ్డి దంపతులు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ప్రశాంతిరెడ్డి మాటాడుతూ.. వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేసి టీడీపీలో చేరడం రాష్ట్రంలోనే తొలిసారన్నారు. ఇంకా అనేకమంది వలంటీర్లు విముక్తి కోసం వేచి ఉన్నారని, వారంతా టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కొన్ని ప్రాంతాల్లో వలంటీర్లతో వైసీపీ నాయకులు బలవంతంగా రాజీనామాలు చేయిస్తున్నారన్నారు. వీరు స్వచ్ఛందంగా వచ్చి టీడీపీలో చేరారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు సిఎం అయిన వెంటనే వలంటీర్లకు 10 వేల జీతం ఇస్తారన్నారు. పార్టీలో చేరిన ప్రతిఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందన్నారు.

బాలికలదే హవా..!

('మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో ఉత్తీర్ణతా శాతం 78 కాగా, జిల్లాలో 21,293 మందికి గాను, 17,292 మంది ఉత్తీర్ణులై 81 ఉత్తీర్ణతా శాతంతో రాష్ట్రంలో జిల్లా 6 వ స్థానంలో నిలిచింది.గత సంవత్సరంతో పోలిస్తే ఇది 8% శాతం అధికంగా ఉన్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు తెలియజేశారు. ఒకేషనల్ విద్యార్థులు మొదటి సంవత్సరంలో 64 శాతం , రెండవ సంవత్సరంలో 72 శాతం ఉత్తీర్ణులైనట్లు ఆయన తెలిపారు. ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఫలితాలలో ఫెయిల్ అయిన లేదా ఇంప్రూవ్ మెంట్ వ్రాయదలచుకున్న విద్యార్థులకు మే నెల 24 నుండి జూన్ నెల 1వ తేదీ వరకు సప్లమెంటరీ పరీక్షలు రెండు పూటలా జరుగుతాయని దీనికి సంబంధించిన పరీక్ష ఫీజులను సంబంధిత కళాశాలలో ఈనెల 18 నుండి 24 వరకు చెల్లించవచ్చునని పేర్కొన్నారు. సప్లమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలు మే నెల 1 నుండి 4 వరకు జిల్లా కేంద్రాలలో నిర్వహింపబడతాయని శ్రీనివాసులు తెలియజేశారు. ఈ ఫలితాలలో పొందిన మార్కులతో సంతప్తి చెందని విద్యార్థులు, రీవెరిఫికేషన్ , రికౌంటింగ్ లకు దరఖాస్తు చేసుకోవచ్చునని, దీనికి సంబంధించి రీకౌంటింగ్ కు ప్రతి పేపర్ కు 260/- రూపాయలురీవెరిఫికేషన్ కు ప్రతి పేపర్ కు రూ.1300/-లు చొప్పున ఫీజులను ఆన్ లైన్లో ఈనెల 24 వరకు చెల్లించవచ్చునని పేర్కొన్నారు. ఆశించిన మార్కులు పొందలేక పోయిన విద్యార్థులు ఎటువంటి నిరాశకు గురి కావద్దని సూచింపచారు.

కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కె. రాజు పరిచయ కార్యక్రమం

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొప్పోలు రాజు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ పరిచయ కార్యక్రమంలో కె రాజు మాట్లాడుతూ దేశంలో దుర్మార్గపు పాలన సాగుతుందని, రాజ్యాంగాన్ని రచించిన డాక్టరు బాబాసాహెబ్ అంబేద్కర్ ఇటువంటి పాలన దేశంలో చూస్తానని అనుకోలేదన్నారు. అటువంటి పాలన చేస్తున్న రాజకీయ పార్టీలకు ప్రజలు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిగా ఏర్పడి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయన్నారు. ఇండియా కూటమిలో ఉన్న ప్రాంతీయ పార్టీలన్నీ రాహుల్‌గాంధీని ప్రధానిగా చేసుకోవాలని ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ నియోజకవర్గానికి పోటీ చేస్తున్న ఫయాజ్, ఉదయగిరి నియోజకవర్గానికి పోటీ చేస్తున్న సోము అనీల్‌కుమార్‌రెడ్డి మిగిలిని అన్ని నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైసిపికి తగిన బుద్ధిచెప్పాలి

-కందుకూరు విషయంలో విజయసాయిరెడ్డిది విలన్ పాత్ర

- టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు విమర్శలు

ప్రజాశక్తి-కందుకూరు



మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు నియోజవర్గాన్ని ప్రకాశం జిల్లా నుంచి విడదీసి నెల్లూరు జిల్లాలో కలిపే అంశంలో వైసిపి ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి విలన్ పాత్ర పోషించారని కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రామాయపట్నం పోర్టు దగ్గర ఇండోసోల్ పరిశ్రమ పేరుతో 8వేల ఎకరాలను తన అల్లుడు శరత్ చంద్రారెడ్డికి దోచిపెట్టేందుకే విజయసాయిరెడ్డి పెద్ద ప్లాన్ వేశారని ఆరోపించారు. కేవలం ఆ కోణంతోనే నియోజకవర్గ ప్రజలకు అన్యాయం చేశారని విమర్శించారు. 22 నెలల క్రితం రామాయపట్నం పోర్టు శంకుస్థాపనకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చినప్పుడు అనేక హామీలు ఇచ్చారని నాగేశ్వరరావు గుర్తు చేశారు. రాళ్లపాడు ఎడమ కాలువ కోసం 25 కోట్లు, కందుకూరు ఉత్తర బైపాస్ రోడ్డు కోసం మరో 25 కోట్లు, ఇంకా మున్సిపాలిటీలో మౌలిక వసతుల కోసం ఉలవపాడు మండలం కరేడులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి హామీలు ఇచ్చారని, కానీ ఇంతవరకు పైసా విధిల్చలేదని అన్నారు.సాక్షాత్తు ముఖ్యమంత్రి హెూదాలో ఇచ్చిన హామీలకే దిక్కు లేదని అలాంటప్పుడు హామీలు నెరవేర్చకుండా ఇప్పుడు ఆ పార్టీ నేతలు ఏ మొహం పెట్టుకుని ప్రజలను ఓట్లు అడుగుతారని నాగేశ్వరరావు ప్రశ్నించారు.

శివరామ్ విషయంలో అపోహలు వద్దు

మాజీ శాసనసభ్యులు, పెద్దలు డాక్టర్ దివి శివరాం తో తనకు 20 ఏళ్లుగా అనుబంధం ఉందని, ఆయనంటే తనకు ఎంతో గౌరవం అని నాగేశ్వరరావు తెలిపారు. తనకు ఇంచార్జ్ పదవి రావడంలో గానీ, తనను పార్టీ అభ్యర్థిగా ప్రకటించడంలో గానీ ఆయన పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. శివరాం గారి విషయంలో జరుగుతున్న ప్రచారాలను నమ్మవద్దని ఆయన వ్యక్తిగత కారణాలతోనే దూరంగా ఉంటున్నారు తప్ప మరొకటి కాదని నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. శివరాం సూచనలు, సలహాలతోనే రాబోయే ఎన్నికల్లో ముందుకు వెళతానని ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకష్ణ, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి నాగరాజు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నెల్లూరు రూరల్ పరిధిలోని కనుపర్తిపాడు ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజిలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీ లించారు. ఆయన వెంట నెల్లూరు, నెల్లూరు రూరల్ ఆర్వోలు వికాస్, మలోల తదితరులు వున్నారు.

పసిడి పరుగులు

(మొదటి పేజీ తరువాయి)

ఏకంగా సవరుపై రూ.10వేలు పెరగడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బంగారు ధరలు పైపైకి పెరుగుతున్న సమయంలో స్వర్ణకారులకు పనులు కూడా తగ్గాయి. పరిస్థితి ఇలాగే ఉంటే బంగారు కొనాలంటేనే భయపడే రోజులు వస్తాయి.



ప్రచారం చేస్తున్న బుర్రా కుమారుడు

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలం కరేడు పంచాయతీలో శుక్రవారం వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్, ఆయన సతీమణి బుర్రా లక్ష్మి, కుమారుడు ఇంటింటి ప్రచార నిర్వహించారు. లింగారెడ్డి మధుసూదన్ రెడ్డి, కరేడు గ్రామ సర్పంచ్ చేవూరి. వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు నన్నం పోతురాజు, మాజీ సర్పంచులు కొక్కిలిగడ్డ కష్ణమూర్తి, స్వర్ణ పరంధామ రెడ్డి ఉన్నారు.

ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నాలుగో సచివాలయం ఏడో త వార్డు వాసవి నగర్ కాలనీలో శుక్రారం వైసిపి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి కందుకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ఎన్నికల ప్రచారం జరిగింది. ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడారు. పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, జే సి ఎస్ కోఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, ఎనాయకులు మురారి శెట్టి శ్రీకాంత్, తాళ్లూరి వెంకటేశ్వర్లు, కందగడ్డ వెంకటేశ్వర్లు, వేముల రాము,తాతా సంపత్, మురళీ, అప్పల మధు,నాగసూరి శ్రీనివాసులు, జాజుల కోటేశ్వరరావు, గణేశం గంగిరెడ్డి, తోకల కొండయ్య, రావులకొల్లు బ్రహ్మానందం, రేణమాల అయ్యన్న, మద్దాలి జగదీష్, ఎర్రమాల నాగభూషణం, షేక్ హమీద్,చీమకుర్తి కష్ణారెడ్డి, డిసిహెచ్ మాలకొండయ్య, రావినూతల రాజు,పెయ్యల వెంకట రమణయ్య, గేరా మనోహర్, తానికొండ శ్రీను, దేవి శెట్టి రాజేష్,చనమాల కోటేశ్వరరావు ఉన్నారు.




ప్రచారం చేస్తున్న విజయిసాయిరెడ్డి,

ప్రజాశక్తి
శనివారం 13 ఏప్రిల్ 2024

హోం ఓటింగ్ ప్రక్రియ పటిష్టంగా నిర్వహించాలి

-రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్



మాట్లాడుతున్న కమిషనర

, ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

అన్ని శాఖల సమన్వయం చేసుకుని సార్వత్రిక ఎన్నికల ప్రక్రియను ప్రణాళికా బద్ధంగా పూర్తి చేసి, హోం ఓటింగ్ ప్రక్రియ ప్రతిష్టంగా నిర్వహించాలని నెల్లూరు సిటీ అసెంబ్లీ 117 నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, సంబంధిత అధికారులకు సూచించారు. సెక్టర్ అధికారులు, సూపర్ వైజర్లు, బి.ఎల్.ఒలకు నగర పాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీఫ్ ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాల మేరకు, జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే సిబ్బంది విధివిధానాలను వివరించారు. ఈ నెల 18వ తేదీ నుంచి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతోందని, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 124 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ప్రక్రియను పూర్తి చేస్తున్నామని, 33 ప్రాంతాల్లో 3 లేక అంతకంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఒకేచోట ఉన్న సందర్భంగా ఆయా ప్రాంగణాల్లో ఓటర్ అసిస్టెంట్ బూత్ లను ఏర్పాటు చేసి ఓటరుకు వారికి సంబందించిన పోలింగ్ కేంద్రం వివరాలు సమాచారం కల్పించనున్నామన్నారు. పోలింగ్ కేంద్ర ప్రాంగణంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసి ఎన్నికలను పర్యవేక్షించనున్నామని తెలిపారు. ఈ నెల 14 తేదీ వరకే మాత్రమే కొత్త ఓటరు నమోదు చేసుకొనుటకు అవకాశము ఉన్నదని, ఇప్పటి వరకు అందుకున్న ఫార్మ్ – 6 దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పై స్థాయి అధికారులకు ఆమోదము పంపించాలని సూచించారు.హోం ఓటింగ్ నిర్వహణకు నిర్దేశించిన గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని సూచించారు. 18నుంచి 20వ తేదీ వరకు ఫార్మ్ –12 డి ద్వారా 85 సంవత్సరాలు దాటిన వారు, వికలాంగులకు ఇంటి వద్దకే సిబ్బంది వెళ్లి ఓటు హక్కును వినియోగిం చుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో నగర పాలక సంస్థ ఏ.ఆర్.ఓ. పి.దేవీ కుమారీ, ఏ.ఈ.ఆర్.ఓ. వెంకటేశ్వర రావు, టి.పి.ఆర్.ఓ. ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్లకు భరోసా..


ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

ప్రజా సేవ చేసే వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని.. వాలం టీర్లకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని నారా చంద్రబాబు నాయుడు భరోసా కల్పించారని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి పేర్కొన్నారు. నెల్లూరు నగరం 48వ డివిజన్ లో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం ముమ్మ రంగా నిర్వహించారు, బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు . రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ...ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని, ఎమ్మెల్యేగా నారాయణ ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. అనంతరం రమాదేవి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదలను గుర్తించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ నే అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మరిన్ని సంక్షేమ పథకాలను మహిళలకు, పేద లకు అందించబో తున్నామని వాలంటరీ వ్యవస్థను తొలగిస్తామన్న అపోహలు నమ్మొద్దని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సేవ చేసే వాలంటీర్లకు పదివేల రూపాయల గౌరవ వేతనం అందిస్తామన్నారు.

ప్రతి అడుగూ ప్రజా శ్రేయస్సు కోసమే

ప్రజాశక్తి- నెల్లూరు సిటీ

అధికారంలో ఉన్న లేకపోయినా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ.. కష్టాల్లో ఉన్నవారికి తోడుగా నిలుస్తున్నారని అందుకే ప్రజల్లో తనపై నమ్మకం కలిగి పార్టీలో చేరుతున్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి పెరుమాళ్ల పద్మజా యాదవ్, ఉడతా శైలజా యాదవ్, అనుపమ, అనురాధ, హరిత, దేవరాల భార్గవి, తదితరులువై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, నెల్లూరు రూరల్ తెగులుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పద్మజా యాదవ్ ఎక్కడ ఏ పార్టీలో ఉన్నా అంకితభావంతో పనిచేసే అలవాటు ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి రావాలని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు.ఎన్నికల సమయంలో ఇలాంటి కష్టం చేసే నాయకులు తెలుగుదేశం పార్టీలోకి రావడం నాకు మరింతగా అండగా ఉంటారని భావిస్తున్నానన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ఏకరోనా కంటే ప్రమాధకారి 'కాకాణి'లి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ కంటే అత్యంత ప్రమాధకా రి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహ న్ రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం మండలంలోని కోడూ రు గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ కరోనా వైరస్ నికూడా క్యాష్ చేసు కున్న ఘనుడు గోవర్ధన్ రెడ్డి అని వి మర్శించారు. పేదలకు సాయం పేరు తో రైతుల నుంచి వ్యాపారులు, పా రిశ్రామికవేత్తల వరకు ఎవరినీ వదల కుండా కాకాణి దోచుకొన్నారన్నారు. దండుకున్న కోట్లాది రూపాయలతో పొదలకూరు రోడ్డులో కాకాణి కరోనా ప్యాలెస్ కట్టుకున్నారని ఆరోపించారు. భూకుంభకో ణాలకు, అక్రమ మైనింగ్ కు పొదల కూరును మంత్రి గోవర్ధన్ రెడ్డి అడ్డాగా మార్చారని ధ్వజమె త్తారు. టీడీపీ ప్రభుత్వ పాలనలోనే సర్వేపల్లి నియోజకవర్గం అన్ని రం గాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. రైతుల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని దశాబ్దాలుగా పెండింగ్‌లోని సాగునీటి ప్రాజెక్టులను అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. గోవర్ధన్ రెడ్డి పా ల్పడుతున్న అవినీతి అక్రమాల నేపథ్యంలో సర్వేపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి రోజురోజుకూ ఆదరణ అనూహ్యంగా పెరుగుతోందన్నారు. రానున్న ఎన్నిక ల్లో మంత్రి కాకాణి సర్వేపల్లి నియో జకవర్గం ప్రజలు గుడ్ బై కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల ఆదరాభి మానాలు చూస్తుంటే 1994–1999 ఎన్నికల నాటి పరిస్థితులు కనిపిస్తు న్నాయని, భారీ మెజారిటీ సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన మాజీ మంత్రి సో మిరెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా బ్యాండు మేళాలు, తప్పెట్లు, బాణాసంచావేడుకలతో ఘన స్వాగతం పలికారు. మహిళ లు మంగళ హరతులతో స్వాగతం చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు సన్నారెడ్డి సురే ష్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, నాయకులు వీరబో యిన గంగాధర్, కావల్ రెడ్డి శ్యాం సుందర్ రెడ్డి, ఊటుకూరు అవినాష్, ఆవుల మునిరత్నం, తదితరులు పాల్గొన్నారు.

ఈవిఎంలపై సిబ్బందికి అవగాహన

ప్రజాశక్తి-వెంకటాచలం

స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం సర్వేపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిన్న ఓబులేసు ఆధ్వర్యంలో సెక్టర్ అధికారులు ఎన్నికల సిబ్బందికీ ఈవిఎంలపై అవగాహన కల్పించారు.

కార్యక్ర మంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పూర్ణచంద్రరావు, అన్ని మండలాల తహశీలార్లు ఉన్నారు.



రామదాసుకండ్రిగలో ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-వెంకటాచలం

సర్వేపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తరపున ఆయన కుమార్తె సోమిరెడ్డి సింధూ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమిరెడ్డి హయాంలో రామదాసుకండ్రిగ పంచాయతీలో జరిగిన అభివృద్ధి చూసి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ఓట్లు వేయాలని కోరారు.. కార్యక్రమంలో మోహన్ నరసయ్య,చాట్ల వెంకటసుబ్బయ్య తదితరులు ఉన్నారు.

ఆత్మకూరు విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - ఆత్మకూర్ అర్బన్

ఇంటర్మీడియట్ ఫలితాలతో పాటు ఒకేషనల్ కోర్స్ ఇంటర్ ఫలితాలు శుక్రవారం విడుదల య్యాయి. ప్రభుత్వ ఒకేషనల్ కళాశాల విద్యార్థులు 78శాతం ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపల్ వాణిశ్రీ తెలిపారు. ఒకేషనల్ కోర్సు ఏ అండ్ టి కోర్సులో ద్వితీయ సంవత్సరం విద్యార్థిని శ్రీలేఖ 938 మార్కులు సాధించి ప్రథమ స్థానం లో నిలిచింది. అదేక్రమంలో తొలి సంవత్సరం ఒకేషనల్ ఏ అండ్ టి విద్యార్థిని వేములపాటి జ్యోతి 500కు గానూ 473 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ సంవత్సరం లో మొత్తం 113 మంది హాజరు కాగా 102మంది ఉత్తీర్ణులై 90శాతం ఫలితాలు సాధించినట్లు తొలి సంవత్సరం ఒకేషనల్ కోర్సులో విద్యార్థులకు గానూ 92మంది ఉత్తీర్ణులై 70 నిమిషాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలియజేశారు.



మహిప్రియ 985 మార్కులు


కె.రోహిణి 981 మార్కులు


విష్ణువర్ధన్‌రెడ్డి 464 మార్కులు


మోహనశ్రీయ 461 మార్కులు


బొమ్మిరెడ్డి హర్షిత 464 మార్కులు


వి.జ్యోతి 473 మార్కులు

ఇంటర్మీడియట్ జనరల్ ఫలితాలలో పట్టణంలోని ప్రియదర్శిని కళాశాల విద్యార్థిని మహ ప్రియ 985 మార్కుల సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్లు కళాశాల నిర్వాహకు లు తెలిపారు. కార్యక్రమంలో ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాలలో బి హర్షిత 464 మార్కులు, ఎం.విష్ణువర్ధన్ రెడ్డి 464 మార్కులు, జి సుస్మిత 462 మార్కులు, ఎన్ పరమేశ్వరి 460 మార్కులు, ఎన్.కె. సుబేరియా 460 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారని కళాశాల నిర్వాహకులు తెలిపారు వారిని కరస్పాండెంట్ శ్రీనివాసులు రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

బివిఎస్ఆర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరం జి మోహన శ్రీయ 460 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం కె.రోహిణి 981 మార్కులు సాధించారు. మంచి ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసనాయుడు అభినందించారు.

'ప్రగతి' విద్యార్థుల హవా..

ప్రజాశక్తి-ఉదయగిరి



రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం వెలువడిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఉదయగిరిలోని ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థుల హవా కొనసాగింది. జూనియర్ ఇంటర్ బైపిసిలో కె.ధనలక్ష్మి 440 మార్కులకు గానూ 431, ఎంపిసిలో కె.యోగేశ్వర్ రెడ్డి 470 మార్కులకు గానూ 452, షేక్ రహమతుల్లా 447, మసీర 442, మహమ్మద్ జుబేర్ 439, జహీర్436, కనిషా 421, షిరిన్ 419, నాజీరా 416, నిహారిక 414, హసీబా 402 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో జాహ్నవి 957, మసీహ 950, రోషన్ 923, సుప్రియ 918, ఖాన్సా 908, బైపిసి విభాగంలో మేఘన 955, హబీబా 938, ఖలీల్ 931, సునీల్ 935, సమ్రీన్ 921 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఖాజా మొయినుద్దీన్ మాట్లాడుతూ అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులను అభినందించారు. కళాశాల అధ్యాపక బృందాన్ని కూడా ఆయన అభినందిస్తూ ఎంతో క్రమ శిక్షణతో విలువలతో కూడిన విద్యను అందించడమే తమ కళాశాల లక్ష్యమని తెలిపారు.

ఎట్టకేలకు పైప్‌లైన్లకు మరమ్మతులు

ప్రజాశక్తి-వరికుంటపాడు


మరమ్మతులు చేపడుతున్న దృశ్యం

అసలే వేసవికాలం ఆపై తాగునీటి ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఏర్పడింది. ఎండలు మండిపడు తున్నాయి. వృథాగా పోతున్న నీటిపై అడ్డుకట్ట వేయకుంటే భవిష్యత్తులో తాగునీటి ఇబ్బందులు తలెత్తే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఎన్నో ఏళ్లుగా పైపులకు మరమ్మతులను నోచుకో పోవడంతో విలువైన తాగునీరంతా వృథాగా పోతుంది. ఈ తతంగమంతా మండలంలోని పెద్దిరెడ్డిపల్లిలో ప్రత్యక్షంగా కనిపిస్తుంది. పెద్దిరెడ్డిపల్లిలోని తోటల చెరువుపల్లి పామూరుకు వెళ్లే దారిలో పైప్ లైన్లు లీకై నిరంతా వృథాగా పోతుంది. పాఠశాల సమీపంలోని కూడలిలో మరొకచోట ఇదే పరిస్థితి నెలకొంది. ప్రధాన వీధిలో కూడా వీధులను బురదమయవుతున్నాయి. అయినా పాలకులు పట్టించుకోవట్లేదు. ఈ తరుణంలో ప్రజాశక్తి దినపత్రికలో మార్చి 22 తేదీన వెలువడిన కథనానికి ఎంపిడిఒ తోట వెంకటకృష్ణ కుమారి స్పందించి పంచాయతీ కార్యదర్శి సికిందర్‌తో మాట్లాడి పైపు లైన్లకు మరమ్మతులు చేయించారు. దాంతో వృథాగా పోతున్న నీటి జలానికి అడ్డుకట్ట పడినట్లు అయింది. అదే నీరు ఉంటే రేపు భవిష్యత్ తరాలలో ఇబ్బంది లేకుండా ఉంటుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


రాజీనామా పత్రాలను సమర్పిస్తున్న వలంటీర్లు

వలంటీర్లు రాజీనామా..

ప్రజాశక్తి-నెల్లూరుడెస్క్

కోవూరు మండలంలోని మోడేగుంట గ్రామంలోని నలుగురు వలంటీర్లు గ్రామ సర్పంచ్ కె వి రమణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాజీనామా చేసి పంచాయతీ సెక్రటరీ ఎ.బ్రహ్మయ్యకు ఆ పత్రాలను అందజేశారు. పోతురాజు నవీన్, ఇనమాల ప్రతిమ, తాళ్లూరు వెంకటక్రిష్ణయ్య, భీమతాటి సౌజన్యలు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి మళ్లీ అధికారంలోకి వస్తే తాము వలంటీర్లుగా విధుల్లో చేరుతామన్నారు. తాము స్వచ్ఛందంగానే ఈ రాజీనామాలు చేశామని తెలియజేశారు.

గ్రూప్-2 ఫలితాల్లో 'ఒవెల్' అకాడమీ విద్యార్థుల సంచలనం

ప్రజాశక్తి-నెల్లూరు

గ్రూప్- 2 ఫలితాలలో కనీవిని ఎరుగని ఘన విజయాలను ఒవెల్ ఐఎఎస్ అకాడమీ విద్యార్థులు సాధించారు. అద్భుత విజయాన్ని అందుకున్న పి.శశికుమార్, ఎస్‌కె సోహిల్‌లకు ఒవెల్ అకాడమీ ఛైర్మన్ డాక్టర్ వేణు, సిఇఒ ప్రమీల, ఐఎం మహదేవ్, ప్రిన్సిపల్ వెంకటక్రిష్ణయ్య, ఇతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు. ముగ్గురు అభ్యర్థులు హాజరుకాగా, ఇద్దరు అభ్యర్థులు సెలెక్టవడం సంతోషంగా ఉందన్నారు.

14 నుంచి అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాశక్తి-మర్రిపాడు



మండలం లో ఏప్రిల్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్స వాలు నిర్వహించ నున్నట్లు ఎస్ఐ వి.జాషువా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలపడానికి మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. వారోత్సవాలలో అవగాహన సదస్సులు, మాక్ డ్రిల్ నిర్వహిస్తారన్నారు.

మూడేళ్లుగా 'శ్రీ వశిష్ట'దే టౌన్ ఫస్ట్

ప్రజాశక్తి-కావలి



కావలి పట్టణంలో ఇంటర్ పరీక్షా ఫలితాలలో కావలి శ్రీ వశిష్ట జూనియర్ కళాశాల గత మూడేళ్ల నుండి టౌన్ ఫస్ట్ ఫలితాలలో హ్యాట్రిక్ సాధించిందని కళాశాల డైరెక్టర్ కోట సురేంద్ర రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన తన విద్యార్థులు సాధించిన ఇంటర్ ఫలితాలను వివరించారు. జూనియర్ ఇంటర్ ఎం.పి.సి.లో 2020-21లో సిద్ది మేఘన 465, 2021-22 లో ఎం.డి. మహిత, లక్ష్మి నిఖిలు 465 మార్కులతోనూ, 2023-24లో ఎన్.వి. సంజన 465 మార్కులు తెచ్చుకుని టౌన్ ఫస్ట్ హ్యాట్రిక్ సాధించారని తెలిపారు. బైపిసిలో 2021-22లో జి. లోకహితయ షి,432 మార్కులతో 2022-23లో టి.తేజస్విని 429 మార్కులతో 2023-24లో పి. అక్షిత వర్మ 433 మార్కులతో టౌన్ ఫస్ట్ ర్యాంకులు సాధించి హ్యాట్రిక్ కొట్టారని తెలిపారు.

జూనియర్ ఎం.పి.సి.లో టాపర్లుగా ఎన్.వి.సంజన 465 టౌన్ ఫస్ట్, ఎం.చందుప్రియ 464 టౌన్ సెకండ్, కె.లక్ష్మి హరిత, వి.వి.సాయి హాశిని, బి. హన్సికలు 463 మార్కులతో టౌన్ థర్డ్ ర్యాంక్స్ సాధించారు. ఇంకా వి.వి. సాయి సిరి జాహ్నవి 462, ఎం.సాత్విక, వి.సిరి పూజితలకు 461 మార్కులు, పి.సౌమ్య, ఏ.ప్రశాంతిలకు 460 మార్కులు వచ్చాయి. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో పి.హర్షిత్ కుమార్ 987 మార్కులతో టౌన్ సెకండ్ ర్యాంక్ సాధించారు. ఎ.వి.ఎస్. మహిత్‌శ్రీకి 986, కె.మానస 983 మార్కులు సాధించారు. జూనియర్ బైపిసిలో పి.అక్షిత వర్మ 433 మార్కులతో టౌన్ ఫస్ట్, సీనియర్ బైపిసిలో టి.తేజస్విని 971మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించింది. జూనియర్ సిఇసిలో సాయి మృధుల 465 టౌన్ సెకండ్, సీనియర్ సిఇసిలో టి.లక్ష్మి 845 మార్కులతో టౌన్ సెకండ్ ర్యాంక్ సాధించింది. ఇంతటి ఘన విజయాలను తెచ్చిన విద్యార్థులను డైరెక్టర్,ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

'శ్రీ చైతన్య' విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి-కావలి



ఇంటర్ ఫలితాల్లో కావలి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఎంపిసి విభాగంలో 988 మార్కులు సాధించి పట్టణంలో ప్రథమ స్థానాన్ని పొందారు. కావలి పట్టణంలో వీరి ఘనతను చాటుకున్నారు. సీనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపిసి విభాగంలో షేక్.ఆఫ్తాబ్ అహ్మద్ 988 మార్కులు, జి పూర్ణ సన్నీ సాయి 981 మార్కులు, డి లక్ష్మీ గణేష్ 970మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో షేక్.సకీయా కౌసర్ 966 మార్కులు, కె.నాగసాయి మల్లిక 953 మార్కులు, సి.ఇ.సి విభాగంలో ఎమ్‌డి.అర్షియా 867 మార్కులు, జి సంజన 863 మార్కులుచ ఓ నాగేశ్వరి 862 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపిటిసి విభాగంలో పి.జస్వంత్ 464 మార్కులు, ఎం శివకృష్ణ 462 మార్కులు, పి భాగ్యలత 460 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో జి బాలాజీ 431 మార్కులు, ఎం అమృత వర్షిని 423 మార్కులు, ఎన్ నాగచందన 423 మార్కులు, పి కృష్ణ సౌజన్య 423 మార్కులు, జి.వి. సాయి మోహిత్‌కుమార్ 422 మార్కులు సాధించారు. సిఇసి విభాగంలో ఎన్ పూజిత 459 మార్కులు, ఎన్ రజిత 430, మార్కులు సాధించి పట్టణంలో టాపర్‌గా నిలిచారు. విజయాన్ని సాధించిన విద్యార్థులకు వారితల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ టి.వి.లుకోథర్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు. ఈ ఘన విజయానికి కృషి చేసిన అధ్యాపక సిబ్బందికి, ప్రిన్సిపాల్‌కు, యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

'శ్రీ మేధా'లో అత్యుత్తమ ఫలితాలు



ప్రజాశక్తి-కావలి : సాధారణ విద్యార్థులతో అత్యున్నత ఫలితాలు సాధించడమే కావలి శ్రీ మేధా జూనియర్ కళాశాల లక్ష్యమని కాలేజ్ కరస్పాండెంట్ పి.జానకిరామ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ జూనియర్ ఇంటర్‌లో షేక్.హాఫిజునిస్సా 456 మార్కులు ఎం.పి.సి. గ్రూప్‌లో, రెండో సంవత్సరం జీవన్ కుమార్ ఎం.పి.సి. గ్రూప్‌లో 946 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కరస్పాండంట్, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

ఎపి మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కలిగిరి

స్థానిక ఆదర్శ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు శుక్రవారం వెలువడిన ఫలితాలలో విద్యార్థులు ప్రతిభ చూపించారని ప్రిన్సిపాల్ ఎ.శ్రీను తెలిపారు. ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ప్రతిభను చాటించారు. మొత్తం 75 మంది గానూ 56 మంది ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. వీరిలో సీనియర్ ఎంపిసి పల్లా మధుప్రియ 975 సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే బైపిసిలో వి. త్రిపుర 949 మార్కులు సాధించారు. సిఇసిలో ఎ.మాధురి 774 మార్కులు సాధించారు. అలాగే జూనియర్ ఎంపిసిలో మోహన్ సంగీత 436 మార్కులు, బైపిసిలో బి.ప్రణీత 422 మార్కులు సాధించారు. ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయులను తల్లిదండ్రులను విద్యార్థిని విద్యార్థులను ప్రిన్సిపాల్ ఎ.శీను అభినందించారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-కొండాపురం : ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలలో గవర్నమెంట్ కాలేజ్ విద్యార్థి ఎంపిసి గ్రూపునకు సంబంధించి ఎస్.నరసింహులు 901 మార్కులతో మండలంలో మొదటి స్థానంలో నిలిచారు. 2వ స్థానంలో ఎపి మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపిసి గ్రూపునకు సంబంధించి నరసాపురం నందీశ్వరి 889 మార్కులతో నిలిచారు. జూనియర్ ఇంటర్మీడియట్ ఎంపిసి గ్రూపునకు సంబంధించి మోడల్ స్కూల్ విద్యార్థిని గోసాల సంగీత 380 మార్కులతో మండలంలో మొదటి స్థానంలో నిలిచారు. ఎపి మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో 95మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 48 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో 57మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 38మంది ఉత్తీర్ణులయ్యారు. అలాగే గవర్నమెంట్ కాలేజీలో రెండవ సంవత్సరంలో 58మంది పరీక్షలు రాయగా 48మంది ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో 81మంది పరీక్షలు రాయగా 45మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు ఎక్కువమంది ఉన్నారు. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో బాలికలదే పై చేయిగా నిలిచింది.



'శ్రీ శ్రీనివాస'లో ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-కావలి : నేడు విడుదలైన ఇంటర్ పరీక్షా ఫలితాలలో కావలి శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల విద్యార్థులు టౌన్ ఫస్ట్ స్థానాలను సాధించారు. జూనియర్ ఇంటర్ సిఇసి విద్యార్థిని ఎం.ఎ.భావన 470 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించింది. ఎం.పి.సి. విభాగంలో పులుసు స్నేహ 464, బోయిన లోకేష్ 463 మార్కులతో టౌన్ సెకండ్ స్థానాలు సాధించారు. సీనియర్ ఇంటర్ సి.ఇ.సి. విభాగంలో మక్కే అనూజ 895 మార్కులుతో టౌన్ ఫస్ట్ సాధించగా ఎం.పి.సి. విభాగంలో పెరుగు సౌమ్య 985, వట్టిగుంట సమిత 984 మార్కులు సాధించారు. కళాశాల కరస్పాండంట్ బట్టేపాటి అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ బి.మాల కొండయ్య, డైరెక్టర్లు జి.రమణారెడ్డి, ఎం.మాలకొండయ్య, వి.శ్రీనివాసులు రెడ్డి, ఎన్.రూపేష్, కె.కోటేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు.



ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మండలం బోయిల చిరువెళ్ళ గ్రామంలో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి, నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డికి మద్దతుగా శుక్రవారం రూరల్ వైసిపి నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏదైనా హామీ ఇచ్చాడంటే చేసి తీర్చడమే ఆయన లక్ష్యమన్నారు. గతంలో మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలు 99శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికే చెందుతుందని తెలియజేశారు. అంతేగాకుండా మన యువ ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి గత రెండు సంవత్సరాలుగా నిరంతరం ప్రజల్లోని తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తూ ప్రజల్లో మమేకమై ప్రతి గ్రామంలోనూ ఇప్పటివరకు చేసిన పనులను, భవిష్యత్తులో చేయబోయే పనులను ఆయా గ్రామంలోని ప్రజల అందరికీ తెలియజేసే విధంగా బోర్డులను ఏర్పాటు చేసినట్లు, ఇలా గతంలో ఏ ఎంఎల్ఎ కూడా చేయలేదని తెలిపారు. కాబట్టి మన గ్రామాల అభివృద్ధి భవిష్యత్తులో కూడా కొనసాగాలంటే వైసిపి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు జెడ్‌పిటిసి ప్రసన్న లక్ష్మి, జేసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర, మండల పరిషత్తు వైస్ చైర్మన్ ప్రమీల, బోయిల సిరివెళ్ల సర్పంచి వెంకటేశ్వర్లు, రూరల్ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్

కావలి పట్టణంలోని 36వ వార్డు చెరువు కట్ట గిరిజన సంఘంలో చెడిపోయిన చేతి బోర్లను రిపేరు చేయించి నీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానికులు మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ చెరువు కట్ట సంఘంలో నెల రోజులగా తాగునీటి చేతి బోరింగు చెడిపోయినందున అక్కడ ప్రజలు తాగునీరు కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అక్కడే ఉన్న మరో చేతిబోరింగు నుండి కలుషితమైన నీరు వస్తూ మధ్యలో నీరు ఆగిపోతుండడం వల్ల అక్కడ నివసించే సుమారు 100 కుటుంబాల నిరుపేదలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటివరకు సంబంధిత అధికారులు ఈ సమస్యను పరిష్కరించక పోవడంతో ప్రజలు నీటి కోసం తహతహలాడు తున్నారన్నారు. ఇక్కడ నివసించే వారందరూ నిత్యం కూలి పనులు పాచి పనులు చేసుకుని జీవించే నిరుపేదలని తెలిపారు. తాగడానికి నీరు లేకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో పక్కనే ఉన్న చెరువులో ఉన్న నీటిని తాగుతూ కాలం గడుపుతున్నారన్నారు. ఈ నీటిని తాగడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న గిరిజనులు

ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని వెంటనే చెడిపోయి ఉన్న చేతిబోర్లను మరమ్మతులు చేయించి ఇక్కడ నివసించే ప్రజలకు నీటి సరఫరా పూర్తిగా అందేటట్లు చూడాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు మెడ వెంకటేశ్వర్లు, కె.రత్నమ్మతో పాటు స్థానిక ప్రజలు జి మాల కొండయ్య, వి వెంకటేశ్వర్లు, తలపల శేషమ్మ, ఆర్ అరుణ,ఇండ్ల చెంచులక్ష్మి, మునయ్య, తదితరులు పాల్గొన్నారు.

చెరువులో చేపలు మృత్యువాత

ప్రజాశక్తి-బిట్రగుంట



మృత్యువాత పడ్డ చేపలు, రొయ్యలు

బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీ కడనూతల చెరువులో చేపలు, రొయ్యలు చనిపోయి కొట్టుకొని బయటికి వచ్చాయని సొసైటీ అధ్యక్షులు పి.గిరి రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువులో ఎవరో విషప్రయోగం చేసి ఉంటారని తెలిపారు. మాజీ అధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడుతూ సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో 2023 సంవత్సరం ఆగస్టు 10వ తేదీన రూ.7లక్షలతో 15 లక్షల చేప పిల్లలను అక్టోబర్ నెలలో 4 లక్షల 80 వేల రూపాయలతో 10లక్షల రొయ్యల పిల్లలను చెరువులో వదిలేశామని తెలిపారు. ఇటీవల గుర్తుతెలియని కొందరు చెరువులో దొంగతనంగా చేపలు పట్టే ప్రయత్నం చేయగా వారిని అడ్డుకొని వలలను స్వాధీనం చేసుకొని పోలీసులకు అప్పగించామని, వారే చెరువులో విష ప్రయోగం చేసి ఉంటారని తెలిపారు. చనిపోయిన చేపలు, రొయ్యలు సుమారు రూ.5లక్షల రూపాయలకు పైనే ఉంటుందని తెలిపారు. ఈ ఘటనపై సొసైటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.

కుట్టు మిషన్లు వితరణ

ప్రజాశక్తి-కావలి



స్థానిక వెంగళరావు నగర్ నివాసులు కొండూరు.శ్రీనివాసరావు వారి సతీమణి మారెళ్ళ.ప్రభావతి ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి నివాసంలో సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం చినక్రాక గ్రామానికి చెందిన ఎమ్ హారిక, కావలి పట్టణం తుఫాన్ నగర్‌కు చెందిన షేక్ సాబీరా అనే నిరుపేద మహిళలకు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టు మిషన్లు వితరణ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కనుపర్తి.రాజశేఖర్, గంధం ప్రసన్న ఆంజనేయులు, దాతలు కొండూరు. శ్రీనివాసరావు, వారి కుమారులు దినేష్ సాయి, ధీరజ్ కుమార్, సంస్థ సభ్యులు ఎమ్ అజిత్ బాబు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, దాత కుటుంబ సభ్యులు పాల్గొని పేద మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్లు కనుపర్తి రాజశేఖర్, గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ కొండూరు.శ్రీనివాసరావు వారి సతీమణి మారెళ్ళ.ప్రభావతి ద్వితీయ వర్ధంతి నాడు ఇద్దరు పేద మహిళలకు స్వయం ఉపాధిని నిర్మించడం కోసం కుట్టుమిషన్లు అందజేయడం గొప్ప విషయమని తెలిపారు. శ్రీనివాసరావు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సంయుక్త సేవాసంస్థ ద్వారా శ్రీనివాసరావుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి-వరికుంటపాడు



మండలం లోని వెంగమాంబ పురం, కాంచెరువు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఎంసిసి నోడల్ అధికారిని తోట వెంకటకృష్ణ కుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పోలింగ్ కేంద్రాలలోని ప్రస్తుత వసతులు పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జరగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు తాగునీరు, నీడ, వికలాంగులకు వీల్‌చైర్ తదితర సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులపై పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.



కాటంరెడ్డిని కలిసిన మేకపాటి

ప్రజాశక్తి-అల్లూరు

ఉదయగిరి శాసనసభకు వైసిపి తరపున పోటీ చేస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, మాజీ ఎంఎల్ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డిని అల్లూరులోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గంలో ఉన్న జలదంకి మండలంలోని చామదల, బ్రాహ్మణక్రాక, కొత్తపాలెం సోమవరప్పాడు, కృష్ణపాడు తదితర గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు విష్ణువర్దన్‌రెడ్డి పూర్వపు గతంలోని విష్ణువర్ధన్ రెడ్డి అభిమానులు రాజగోపాల్‌రెడ్డి వచ్చి తమ గ్రామాలలో తిరిగి వైసిపికి ఓట్లు వేయించాల్సిందిగా కోరుతూ ఆహ్వానించారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి సతీమణి, ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాతృమూర్తి మేకపాటి మణిమంజరి శుక్రవారం సాయంత్రం మున్సిపల్ పరిధిలోని మాతమ్మ తల్లి దేవస్థానం, పోలేరమ్మ తల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆమెవెంట చిల్లూరు మంజుష, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకట రమణ మ్మ, మహిళా కౌన్సిలర్లు, రమాదేవి, తిరుపతమ్మ, గుడి సంధ్య, కొండా స్వరూప రాణి, నోటి విజయ జ్యోతి, పుచ్చలపల్లి రాధిక తదితరులున్నారు.

రక్తహీనతను అధిగమించాలి

ప్రజాశక్తి-కావలి



సమాజంలో మహిళలు రక్తహీనతను అధిగమించి ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వాలని వెంగళరావు నగర్ అర్బన్ ఆరోగ్య కేంద్రం వైద్యా అధికారి డాక్టర్ రమ్య తెలిపారు. శుక్రవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం కింద వెంగళరావు నగర్ పి.హెచ్.సి. డాక్టర్ రామ్‌సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. పి.హెచ్.సి వైద్యులు డాక్టర్ రమ్య మాట్లాడుతూ క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవడం ద్వారా మాతృ, శిశు మరణాలు నివారించవచ్చని, రక్తహీనతను అధిగమించాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని, డాక్టర్ల సలహాలు పాటిస్తూ గర్భిణులు ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలన్నారు. జిల్లా లోక్ ఆధాలత్ మీడియేషన్ సెంటర్ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి మాట్లాడుతూ మహిళలు సమతుల్యమైన ఆహారం తీసుకోని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ముఖ్యంగా లింగ నిర్ధారణ నిషేధ చట్టం ప్రకారం భ్రూణ హత్యలకు పాల్పడటం నేరమన్నారు. ఆడ, మగ శిశువులు మధ్య వివక్షత లేకుండా పెంచాల న్నారు. తదరంతరం గర్భిణులకు ఐరన్ సిరప్‌లు, ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్ర మానికి డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్ర మంలో సి.ఇ.ఒ. ప్రసాద్, సూపర్ వైజర్లు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి

ప్రజాశక్తి-ఉదయగిరి :



మాట్లాడుతున్న మహిళా నాయకులు

మహిళలు స్వశక్తితో ఎదగాలంటే టిడిపి అధికారంలోకి రావాలని తెలుగుదేశం జాతీయ అధికారి ప్రతినిధి జోత్స్న పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరు మండలంలోని బొమ్మరాజు చెరువు టిడిపి ప్రధాన కార్యాలయంలో స్త్రీ శక్తి మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోత్స్న మాట్లాడుతూ ఆడపడుచుల ఆత్మగౌరవం తెలుగు ప్రజల కీర్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన నేత దివంగత మాజీ ముఖ్యమంత్రి నట సౌర్వభౌముడు నందమూరి తారక రామారావు అని అన్నారు. అటువంటి నేత స్థాపించిన తెలుగుదేశం పార్టీలో మనం ఉండటం అదృష్టంగా భావించి, తెలుగుదేశం గెలుపునకు తమవంతు కృషి చేయాలని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం మనమందరం కష్టపడి పనిచేసి టిడిపిని గెలిపిద్దాం అని పిలుపునిచ్చారు. ప్రజా సేవకులు ఉదయగిరి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల గెలుపు కోసం కష్టపడి పని చేసి విజయాన్ని చేకూర్చాల న్నారు. నూతలపాటి జయలక్ష్మి, శైలజ, మహిళా నాయకులు, తదితరులున్నారు.

నీటి కొరత నివారణకు చర్యలు

ప్రజాశక్తి-ఉదయగిరి



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలో నెలకొన్న నీటి కొరత నివారణ చర్యలు చేపడుతున్నామని ఇఒపిఆర్‌డి మల్లికార్జున పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో అవిలేకర్లతో మాట్లాడుతూ పట్టణంలో ఎదురవుతున్న నీటి ఎద్దులను తాత్కాలికంగా రాష్ట్ర నిధులతో పంచాయతీ తీర్మానంలో ఆమోదించిన వర్కులను కాంట్రాక్టర్ల ద్వారా నీటిని ట్యాంకర్ల ద్వారా అందిస్తామన్నారు. పట్టణంలోని బిసి, ఎస్‌టి కాలనీల్లో తాత్కాలికంగా ప్రభుత్వ సూచించిన కాంట్రాక్టర్ ద్వారా వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలోనే పైప్‌లైన్ ద్వారా ప్రస్తుత ట్యాంకర్‌కు ఏర్పాటు చేసి శాసిత పరిష్కారం చూపుతామన్నారు. అందుకు తగ్గట్లుగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. దాతలు ఎవరూ మంచి నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేయకూడదని ఆదేశించారు.

టిడిపిలోకి వైస్ చైర్మన్ సర్దార్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని గత ఎన్నికల్లో 17వ వార్డు వైసిపి నుండి కౌన్సిర్‌గా గెలుపొందిన మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్.సర్దార్ మున్సిపల్ వైస్‌చైర్మన్‌గా పదవిలో కొనసాగుతూ వైసిపిని వీడి టిడిపిలో చేరారు. గత 12 సంవత్సరాలు వైసిపిలో ఉన్న వైస్‌చైర్మన్ సర్దార్‌ను టిడిపి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరులోని తన నివాసంలో టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆత్మకూరు అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞులైన ఆనం రామనారాయణ రెడ్డితోనే సాధ్యమని, ఆ నమ్మకంతోనే వైసిపిని వీడి టిడిపిలో చేరినట్లు సర్దార్ తెలిపారు. కార్యక్రమంలో తాళ్లూరు గిరినాయుడు, బుజ్జిరెడ్డి తదితరులున్నారు.

ఎన్నికల ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి-కావలి



జై భీమ్ రావు భారత్ పార్టీ కావలి నియోజకవర్గం అభ్యర్థి మైనంపాటి ఏసురత్నం శుక్రవారం తన తొలి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. సంఘ సంస్కర్తలైన జ్యోతిరావుపూలే, బి.ఆర్. అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ ల విగ్రహాలకు పూలమాలలేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ ముగ్గురు మహనీయుల ఆశయాల సాధనలో నడుస్తూ, పేదలు, బడుగు, బలహీన వర్గాలకు జై భీంరావ్ భారత్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అన్ని సామాజిక వర్గాలకు కమ్యూనిటీ హాళ్లు నిర్మించడం, ప్రతి గ్రామంలో రైతు సమస్యలను పరిష్కరించడం గ్రామ, పట్టణ రోడ్లు బాగుచేయించడం, తాగునీరు, సాగునీరు, ఇబ్బందులను తీర్చడానికి కృషి చేస్తామన్నారు. ప్రధాన పార్టీలు ఈ ఎన్నికల్లో విచ్చలవిడిగా మద్యం, డబ్బు పంచుతున్నాయని, వాటిని అరికట్టడానికి ప్రయత్నిస్తానన్నారు. ఎస్.సుందరయ్య, డి.ఏసురత్నం, యోహాను, సుమన్, తదితరులున్నారు.



కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-వరికుంటపాడు

రాష్ట్రంలో గెలుపు టిడిపి దేనని వరికుంటపాడు బిసిసెల్ అధ్యక్షులు మానం కొండలరావు యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వేంపాడు పంచాయతీలో ఇంటింటా సూపర్ సిక్స్ పథకాల పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేసి పార్టీని ముందుకు నడిపించాలని కోరారు. నూతలపాటి వెంకటనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

సంగం చెక్‌పోస్టు వద్ద తనిఖీలు

- రూ.1.48లక్షలు స్వాధీనం

ప్రజాశక్తి-సంగం

సంగం చెక్ పోస్ట్ వద్ద ఎన్నికల్లో భాగంగా ఏర్పాటు చేసిన పోలీస్ తనిఖీ కేంద్రాన్ని ఆర్డీవో మధులత, డిఎస్‌పి కోటారెడ్డి పరిశీలించారు. పలు వాహనాలను ఆపి తనిఖీ చేశారు. ఈ క్రమంలో నెల్లూరు నుండి విరువూరు వైపు వెళు న్న కారును ఎస్ఐ నాగార్జున రెడ్డి తనిఖీ చేయగా కారులో ఎటువంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న లక్షా 48వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రజలు రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్లకూడదన్నారు. రూ.50వేలకు మించి నగదు తరలిస్తే సరైన పత్రాలు చూపించాలని తెలిపారు.

పాతాళపల్లిలో ఎన్నికల ప్రచారం



ప్రజాశక్తి-అనంతసాగరం : మండలం పాతాళపల్లి, గోవిందంపల్లి గ్రామాలలో శుక్రవారం ఆత్మకూరు నియోజకవర్గం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు ఆయన వివరించారు. మే 13వ తేదీ జరిగే ఎన్నికలలో ఆయన గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, అంకిరెడ్డి, సంపూర్ణమ్మ, పిచ్చిరెడ్డి, జనార్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.

ప్రజాసేవకే అంకితం..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

నల్లపరెడ్డి కుటుంబం ప్రజాసేవకే అంకితమని వైసిపి నాయకులు కావలి రవి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ముదివర్తిపాలెం కలవామూల కండ్రిగ గ్రామంలో సీనియర్ వైసిపి నాయకులు కావలి రవి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నల్లపరెడ్డి కుటుంబ చరిత్ర తెలియకుండా కొందరు ప్రతిపక్ష నేతలు తమ నాయకులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి గురించి వారి కుటుంబ సభ్యుల గురించి మాట్లాడడం సరికాదన్నారు. పేదప్రజల బాగు కోసమే నల్లపరెడ్డి కుటుంబం 60 సంవత్సరాల నుంచి సేవలందిస్తున్నారన్నారు. ప్రసన్నకుమార్ రెడ్డిని విమర్శించే స్థాయి, అర్హత విమర్శించే వాళ్లకు లేవన్నారు. రాజకీయ లబ్ది కోసం అనవసరంగా నల్లపరెడ్డి కుటుంబాన్ని ఇంకొకసారి విమర్శిస్తే సహించేదిలేదన్నారు. రాజకీయాలు అంటే ఎగిరి కాళ్ళు కొట్టడం కాదన్నారు. కార్యక్రమంలో వెన్ను ఉమామహేశ్వర్, గుడి విజయకుమార్ రెడ్డి, గుంటక రమణయ్య, గోళ్ళ సునీల్, గోళ్ళ వెంకటయ్య పాల్గొన్నారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని వైసిపి నాయకులు రాపూరు సుందరరామిరెడ్డి, సద్ద రవీంద్రారెడ్డి అనుచరులు శుక్రవారం ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో జిల్లా వైసిపి సీనియర్ నాయకులు ఊరిబిండి ప్రభాకర్ రెడ్డి, వైసిపి నాయకులు అంకిరెడ్డి, సంపూర్ణమ్మ, శోభ, జనార్దన్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, ఎద్దుల శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రమణారెడ్డి, సుబ్బారెడ్డి, తదితరులున్నారు.

కలిగిరిలో గ్రామోత్సవం

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరిలో నిర్వహించిన గోటితో వలచిన తలంబ్రాలు, రాములవారి గ్రామోత్సవాన్ని సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కలిగిరమ్మ ఆలయం నుంచి వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు నిర్వహించారు. కార్యక్రమంలో మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ భాస్కర్, కలిగిరి మండల కన్వీనర్ రంగారావు, భాస్కర్, శ్రీహరి, ప్రసాద్ రెడ్డి, అంజమ్మ, సౌడమ్మ, రాణెమ్మ, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

మంచాలపల్లిలో టిడిపి ర్యాలీ

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని మంచాలపల్లి గ్రామంలో టిడిపి నాయకులు పాత పాటి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం అధికారంలోకి రాగానే చేయనున్న పథకాలను

ప్రతిరోజూ వాటర్‌బెల్ మోగించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రతిరోజు తప్పనిసరిగా వాటర్ బెల్ 3సార్లు మోగించాలని ఎంఇఒ-1 షేక్ మస్తాన్ వలీ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గంగిరెడ్డి పల్లి పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం దష్ట్యా ప్రభుత్వ నిబంధన మేరకు ప్రతిరోజు ప్రతి పాఠశాలలో మూడు సార్లు వాటర్ బెల్ మోగించి విద్యార్థులతో మంచినీరు తాగించే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని, ఒంటిపూట బడుల దృష్ట్యా ప్రతి విద్యార్థి ఎండలో తిరగకుండా ఇంటిలోనే ఉండాలని



మాట్లాడుతున్న ఎంఇఒ షేక్ మస్తాన్‌వలీ

విద్యార్థులకు తగు సూచనలు సల హాలు ఇవ్వాలని తెలియజేశారు. అనం తరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిం చారు. ప్రతిరోజు మెనూ ప్రకారం తయారు చేయాలని, విద్యార్థులను తమ పిల్లలుగా భావించి ప్రతిరోజు రుచి శుచికరంగా భోజనం తయారు చేయాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ప్రధానోపాధ్యా యులకు తెలియజేశారు. నాడు-నేడు పనులను పరిశీలిస్తూ నాణ్యమైన వస్తువులను వాడుతూ నాణ్యతగా త్వరితగతిన పనులు పూర్తి చేయాల న్నారు. ముఖ్యంగా సాధారణ ఎన్నికల నేపథ్యంలో పాఠశాలల్లో ఉన్న ప్రతి పోలింగ్ స్టేషన్స్‌లో ఎలక్ట్రిఫికేషన్, ఫ్యాన్స్, ట్యూబ్ లైట్స్ తలుపులు కిటికీలు ఏ విధమైన మరమ్మతులు ఉంటే సక్రమంగా ఉండే విధంగా మరమ్మతులు చేయించాలని తెలియ జేశారు. అలాగే ప్రతి అంగన్ వాడీ కేంద్రంలోని 5 యేళ్ల వయస్సు నిండిన విద్యార్థులను తప్పనిసరిగా ఒకటవ తరగతి చేరే విధంగా అంగన్ వాడీ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులకు తగు సూచనలు ఇవ్వాలన్నారు. కార్యక్ర మంలో పాఠశాల హెచ్ఎం జ్యోతి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న గ్రామ సచివాలయం వలంటీర్లు శుక్రవారం పంచాయతీ కార్యదర్శులకు రాజీనామాలు అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలో జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రెండోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేస్తామన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వలంటీర్లు మూకుమ్మడిగా శుక్రవారం రాజీనామా చేశారు. ఎంపిడిఒ కార్యాలయానికి చేరుకొని వారి రాజీనామా పత్రాలను ఎంపిడిఒ తోట వెంకట కృష్ణ కుమారికి అందజేశారు. మండలంలో వాలంటీర్లు 172 మంది ఉండగా సుమారు 85మంది రాజీనామా చేసినట్లు ఆమె తెలిపారు.

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని బసినేనిపల్లి సచివాలయానికి చెందిన 19మంది గ్రామ వలంటీర్లు శుక్రవారం పంచాయతీ కార్యదర్శి మాల్యాద్రికి రాజీనామా పత్రాలను అందజేశారు. వారు మాట్లాడుతూ జగన్‌పై ప్రతిపక్ష నాయకులు ఎటువంటి కుట్రలు పన్నినా వాటికి భయపడమని జగనన్న కోసం ఏ త్యాగానికైనా సిద్ధమన్నారు.

కావ్యకృష్ణారెడ్డి ప్రచారం



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం 38వ వార్డు వైకుంఠపురంలో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కావ్య క్రిష్ణారెడ్డికి ప్రజలు ఆహ్వానం పలికారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలు పంపిణీ చేస్తూ ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి పట్టణంలో అత్యధిక నష్టం జరిగిన ప్రాంతం వైకుంఠపురం అన్నారు. గత 12యేళ్లుగా బ్రిడ్జి లేక ఈ ప్రాంతం వాసులు నరకం అనుభవిస్తున్నారన్నారు. అనపగుంట నీళ్ల ఇళ్లలో చేరి నా నా ఇబ్బందులు పడుతున్నారన్నారు. నీటి కోసం డ్రమ్ములు పెట్టుకొని ఎదురు చూసే దుస్థితి నెలకొందన్నారు. ఆలోచన లేని నాయకులతో అష్ట కష్టాలు పడుతున్నారని తెలిపారు. నీటి సమస్యను తీరుస్తానన్నారు. సహజ వనరులు, ప్రభుత్వ ఆస్తులు దోచుకునే ఎంఎల్ఎ మనకు అవసరమా అని ప్రశ్నించారు.

బిసిల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

బిసిలు అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే టిడిపి అధికారంలోకి రావాలని నియోజకవర్గ గౌడ్ సంఘం నాయకులు మారుబోయిన జనార్ధన్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గంగపట్నం గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి ఆధ్వర్యంలో జయహో బిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిసి నాయకులు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బిసిలకు రక్షణ కరువైందని, వారికి రక్షణ కల్పించే దిశగా భరోసా ఇచ్చేందుకు టిడిపి జయహో బిసి కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన ఘనత టిడిపిదేనని, 34శాతం ఉన్న రిజర్వేషన్లను 24శాతానికి తగ్గించి జగన్‌రెడ్డి బిసిలకు అన్యాయం చేశారన్నారు. బిసిలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం మినహా నిధులు వెచ్చించలేదన్నారు. టిడిపి ప్రభుత్వ ఏర్పాటుకు బిసి నాయకుల నుండి సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఎంఎల్ఎగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. జిల్లా పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి చెంచుకిషోర్ బాబు, కొండూరు సుధాకర్ రెడ్డి, గంపల అనిల్, బొద్దుకూరు సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని గంగుల వారి అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన గ్రామకంఠం భూమిని అదే గ్రామానికి చెందిన దాసినేని సుబ్బరాయుడు, దాసినేని వెంకటరమణయ్య ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారని శుక్రవారం గ్రామస్తులు తహశీల్దార్ నెహ్రూ బాబుకు ఫిర్యాదు చేశారు. పంచాయతీకి సంబంధించిన స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని గ్రామంలో తొందర్లో జరగబోయే సీతారాముల స్వామి కళ్యాణ ఉత్సవంలో భాగంగా ఊరేగింపు రథం తిరిగేందుకు కానీ ఇతర వాహనాలు తిరిగిందుకు కానీ అవకాశం లేకుండా పోయిందని గ్రామస్తులు ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న గ్రామపంచాయతీ అధికారులకు తెలియజేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని మండల స్థాయి అధికారులు జోక్యం చేసుకొని గ్రామానికి సంబంధించిన స్థలంలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేయాలని గ్రామస్తులు కోరారు.

రూ.10వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి-కలిగిరి



మండలంలోని కలిగిరి పంచాయతీ వింజమూరి శ్రీనివాసులు అనే వ్యక్తి గత 12 యేళ్లుగా పక్షవాతంతో బాధపడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకట రెడ్డి రూ.10వేల ఆర్థికసాయాన్ని అందించారు. మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 10 యేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మన్నేటి వెంకటరెడ్డి తెలిపారు. ప్రతిఒక్కరికీ విద్య, వైద్యం అందించాలనే ఉద్దేశంతో మన ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొదట్లో ఉదయగిరి మండలంలోనే ట్రస్ట్ సేవలు కొనసాగించామన్నారు. కానీ ఉదయగిరి నియోజకవర్గం మెట్ట ప్రాంతమని ఈ ప్రాంత వారికి చేయూతను అందించేందుకు ట్రస్ట్ సేవలు నియోజకవర్గమంత చేపడుతున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు మన ఫౌండేషన్ అన్ని వేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, నాగయ్య, మల్లికార్జున, యానదయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భోజనం ఏర్పాటు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని ఆది ఆంధ్ర ప్రాథమిక పాఠశాలలో హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ లక్కు సింధూర వారి మిత్రమండలి సహాయంతో గత నాలుగు సంవత్సరాల నుంచి ఈ పాఠశాలకు అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేంద్ర ఉపాధ్యాయురాలు మాలకొండమ్మ పూర్వ విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కృష్ణ ప్రసాద్ పాఠశాల కమిటీ సభ్యులు వెంకట్రామిరెడ్డి గాయత్రి పాఠశాలకు సంబంధించిన సిఆర్‌పి లక్ష్మీ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

కవ్వింపు చర్యలు మానుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : టిడిపి కవ్వింపు చర్యలకు త్వరలోనే తగిన గుణపాఠం చెబుదామని నియోజకవర్గం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి వైసిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో గాయపడిన చెన్నకేశవులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకుల బరితెగింపు నియోజకవర్గంలో ఓటమిని అంగీకరించ లేక కవ్వింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. తమ నాయకులపై దాడులు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.

టిడిపిలో పలువురు చేరికలు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం 33వ వార్డు నుండి ముఖ్య నేతలు తెలుగుదేశం పార్టీలో చేరారు. 33వ వార్డు వైసిపి మాజీ ఇన్‌ఛార్జి, కాపు సంక్షేమ సేన కావలి నియోజకవర్గ అధ్యక్షులు సాదు శ్రీధర్, చేబ్రోలు సతీష్, రామిశెట్టి భువనేశ్వర్, సాదు అశోక్, మచ్చు వివేక్, గ్రీష్మంత్, దాట్ల రామకృష్ణ, యేండ్లూరి నవీన్, తదితరులు టిడిపిలో చేరారు. కావలి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వారికి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. 17వ వార్డు బుడంగుంట నుండి భారీ ఎత్తున వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి టిడిపి కార్యాలయంలో పులిమి విజయ్‌భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సాల్మన్, తాటితోటి కృప, మేడిపల్లి సుమన్, మేడిపల్లి సుదర్శన్, గుండాబత్తిన మధు యాలపల్లి మధు, పొంతగాని చంద్ర, దావులూరి బ్రహ్మయ్య, గరిక రవి, దావులూరి జేజి నాయన, పత్రి వివేక్, తదితరులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి పట్టణం పాతవూరులోని వైసిపి ముఖ్య నేతలు తెలుగు దేశం పార్టీలో చేరారు.మైనారిటీ ముఖ్య నేత ఖాదర్ బాబా (బాబు), కావలి పట్టణ ఆధ్యాత్మిక ముఖ్య నేత అరవ తులసి రాంబాబు యాదవ్ గురువారం రాత్రి టిడిపిలో చేరారు. ఆనేమడుగు వైసిపి నుండి టిడిపిలోకి చేరికలు కావలి రూరల్ మండలం ఆనేమడుగు నుండి పలువురు వైసిపి ముఖ్య నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వైసిపి నాయకులు మద్దెల శివ, దొనెపూడి శ్రీనివాసులు, మద్దెల అనిల్, మద్దెల నజీర్, పొంతగుంట నాగరాజు, తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలిపట్టణం 19వ వార్డుకు చెందిన" మసీద్ ఏ మహ్మదీయ" సెక్రటరీ సయ్యద్ సుభాని శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి టిడిపి కార్యాలయంలో షేక్ హజరత్, సయ్యద్ జిలానీ, షేక్ ఇబ్రహీం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కావలి రూరల్ మండలం చలంచర్ల పంచాయతీ నుండి భారీ ఎత్తున వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి టిడిపి కార్యాలయంలో గుర్రం సునీల్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో తాటితోటి మహేష్, జడ్డా మాలకొండయ్య, సాదుమాల కొండయ్య, జడ్డా మహర్షి, దానం రాజా, జడ్డ హజరత్తయ్య, దానం శ్రీధర్, జడ్డా గౌతం, తదితరులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి కావలి టిడిపి - జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ కావ్య క్రిష్ణారెడ్డితో కావలి అభివృద్ధి సాధ్యమని నమ్మి పార్టీలో చేరామన్నారు. భారీ మెజారిటీతో తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఎ, ఎంపి అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

టిడిపిలో మాజీ సర్పంచ్ చేరిక

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని గుడిగుంట గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ అరిముల్ల కొండయ్య, అరిముల్ల కొండయ్య, వేటా మస్తానయ్య, బుడుగుంట వెంకటేశ్వర్లు, పల్లకాయల కృష్ణయ్య వైసిపి నుండి ఆనం సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి రామ నారాయణరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వీరివెంట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు మునగపాటి సునీత సుబ్బరాజు, గుట్టపల్లి శివయ్య నాయుడు, గుట్టపల్లి పెంచల నాయుడు, బిక్కుపాటి



వ్యాను ఢీకొని మహిళ దుర్మరణం

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని సర్వేపల్లి రైల్వే గేట్ వద్ద ఓ ప్రయివేటు స్కూల్ వ్యాన్ ఢీకొని మహిళ దుర్మరణం చెందిన ఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు కథనం మేరకు వివరాలు.. ఈదగాలి గ్రామానికి చెందిన వేందోటి సుబ్రహ్మణ్యం, వెంకటలక్ష్మమ్మ దంపతులిద్దరూ మోటర్ బైక్ పై సర్వేపల్లి కి వెళ్తున్నారు. సర్వేపల్లి గ్రామంలో ఉన్న ఒక ప్రయివేట్ స్కూల్ కి చెందిన వ్యాన్ పిల్లలను తీసుకొని ఈదగాలికి వస్తుండగా ఎదురుగా వస్తున్న బైకును వ్యాను ఢీకొంది. ఈ ప్రమాదంలో బైక్ మీద ఉన్న వెంకటలక్ష్మమ్మ (30)తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మతి చెందింది. పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసుల కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజలపై పన్నుల భారం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

వైసీపీ ప్రభుత్వం సూర్యుడు ఉదయించే రాష్ట్రాన్ని అంధకారం చేసింది. రాజధాని లేని రాష్ట్రంగా చేసి ప్రజలపై పన్నుల భారం మోపి ప్రజల జీవితాలకు చీకట్లు నింపిందని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 21వ డివిజన్, ఉమ్మారెడ్డి గుంటలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే అవ్వా, తాతలకు నెలకు 4 వేల రూపాయల పెన్షన్ నేరుగా ఇంటివద్దకు తెచ్చి అందిస్తారన్నారు.ఏప్రిల్, మే, జూన్ పెన్షన్ కు 1000 రూపాయలు కలిపి జులైలో మొత్తం రూ.7వేలు పెన్షన్ వస్తుందన్నారు. ఒకచేత్తో పది రూపాయలు ఇచ్చి మరో చేత్తో వందరూపాయల లాక్కునే దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు.

ప్రజలే ప్రచారకర్తలు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

మేము ప్రచారం చేయడం లేదని....ప్రజలే మాకు ప్రచారం చేస్తున్నారని...పసుపు జెండాని చూడగానే వారి కళ్లల్లో తెలియని ఆనందంగా కనిపిస్తోందని... మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నారాయణ కుమార్తె సింధూర నారాయణ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు నగరం 45వ డివిజన్లో ఆమె శుక్రవారం పర్యటించారు. డివిజన్ లోని ప్రతీ ఇంటికి...షాపుకెళ్లి... 2014 నుంచి 2019 వరకు నారాయణ చేసిన అభివవృద్ధి పనులను ప్రజలకి ఆమె వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో.. మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకి ఓటేసి... ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకం రెడ్డిని, ఎమ్మెల్యే మా నాన్న పొంగూరు నారాయణలను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజల్ని సింధూర కోరారు.

రైతులకు న్యాయం చేశాం

ప్రజాశక్తి-వెంకటాచలం

వైసిపి ప్రభుత్వంలో పేద ప్రజలకు, రైతులకు అన్ని విధాలుగా న్యాయం జరిగిందని కానీ కొందరు టిడిపి నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేక మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తున్నా రన్నారు.ఎన్ని ఆరోపణలు, విమర్శలు చేసిన రాబోయే ఎన్నికల్లో సర్వేపల్లి ఎమ్మెల్యేగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందుతారని తెలిపారు.

నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేశా

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

టిడిపి అధికారంలో ఉన్నప్పుడు నెల్లూరు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కోట్ల రూపాయలతో నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టానని.. పార్కుల్లో అన్ని మౌలిక వసతులు కల్పించానని.. అందుకే ధైర్యంగా చెబుతున్నానని ప్రజలు చేసిన అభివృద్ధి పనులను గుర్తుపెట్టుకున్నారని మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు.నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్కులో..మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు...టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధలతో కలిసి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీపీఆర్, నారాయణలు పార్క్‌లో పర్యటిస్తూ... జిమ్ చేసి... షటిల్ ఆడి... వాకర్స్‌తో కాసేపు సరదాగా గడిపారు. ఈ క్రమంలో వాకర్స్ ...వారి దృష్టికి పలు సమస్యలను తీసుకొచ్చారు. ఖచ్చితంగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే...చిల్డ్రన్స్ పార్క్ లో నెలకొని ఉన్న



ప్రచారంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నారాయణ

సమస్యలన్నింటిని పరిష్కరించి ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని వాకర్స్‌కి వారు హామీ ఇచ్చారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో...చిల్డ్రన్స్ పార్క్ ని సందర్శించడం జరిగిందని తెలిపారు..ఆ సమయంలో పార్క్ కమిటీ సభ్యులం దరూ జిమ్ సౌకర్యం కావాలని కో రారు. వెంటనే అధికారులతో మాట్లాడి...మగవారికి, ఆడవారికి సపరేట్‌గా జిమ్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అదే విధంగా పిల్లల కోసం స్కేటింగ్, వాళ్ల అడిగిన ప్రతీ ఒక్కటి చేశామని చెప్పారు. ఒక్కప్పుడు నెల్లూరులో చిల్డ్రన్స్ పార్కు, గాంధీ పార్కులు మాత్రమే ఉండేవన్నారు. మిగతా స్థలాల్లో పందులు, కుక్కులు తిరుగుతూ ఉండేవన్నారు. ఆ సమయంలో అధికారులతో మాట్లాడి అసలు నెల్లూరు నగరంలో ఎన్ని పార్కులు స్థలాలు ఉన్నాయో చెప్పాలని కోరామన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. నారాయణతో కలిసి చిల్డ్రన్స్ పార్క్ కి వచ్చి వాకర్స్ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. 2019 నుంచి ఇప్పటి వరకు పార్క్ లో ఏ అభివృద్ధి జరగలేదని వాకర్స్ చెప్పడం జరిగిందన్నారు. నారాయణ అంటేనే ఓ బ్రాండ్ అని కొనియాడారు.

మద్యం అమ్మకాలతో లక్షల కోట్లు స్వాహా

- ఆత్మకూరులో ఎన్నికల ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకుర్ అర్బన్

రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం మద్యం మాఫియాతో లక్ష కోట్లు జగన్ రెడ్డి ఇంటికి తరలిస్తున్నారని టిడిపి, బిజెవి, జనసేన ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం పట్టణంలోని శుక్రవారం ఆనం రామనారాయణరెడ్డి కుమార్తె ఆనం కైవల్య రెడ్డి మహిళలతో కలిసి చావిడి వద్ద నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. అనంతరం టిడిపి బిజెపి జనసేన ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముందుగా పలువురు ఆయనను ఘనంగా సన్మానించారు, అనంతరం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నన్ను ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆనం రామనారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం సెంట్రల్ పార్టీ కార్యాలయం నుంచి కూటమి నాయకులందరూ కలిసి




మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

పాత్రికే సమావేశాన్ని పాత్రికేయ సమావేశం నిర్వహించాలని మాకు ఆదేశాలు పంపడం జరిగింది. ఈరోజు ప్రచారంలో భాగంగా ఆత్మకూరు పట్టణంలో చావిడి నుండి ప్రచారం ప్రారంభించడం జరిగింది. మూడు పార్టీలకు సంబం ధించిన నాయకులు కార్యకర్తలు అభిమా నులు కలిసి రవితేజ కళ్యాణ మండపంలో టిడిపి కార్యాల యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో జరుగుతున్నటువంటి మద్యం కుంభకోణం, మద్యం ద్వారా ఎవరు ఎన్ని రకాలుగా దోపిడీ చేస్తున్నారో పేద వర్గాల ప్రజలు ఏ విధంగా నష్టపోతున్నారో చివరికి జగన్ రెడ్డి ప్రభుత్వం పేద మధ్యతరగతి కుటుంబాల ఆరోగ్యంపై పడిందన్నారు. ఈ మధ్యన్ని సరఫరా చేస్తూ ఉన్నారు.ఆ మద్యం ద్వారా లక్షల కోట్లు దోచుకుంటున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నారన్నారు. ఈ ఐదేళ్లలో వైసిపి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మద్యం పాలసీని మార్చి వేయడం జరిగింది . మద్యం అంచెలంచెలుగా నిషేధం చేస్తానన్నారు. ఈ జే బ్రాండ్ మద్యం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపుగా అన్ని ప్రాంతాలలో షాపు లన్నీ ప్రభుత్వమే హస్తగతం చేసుకొని ప్రభుత్వమే జే బ్రాండ్ అమ్ముతూ ఈ జే బ్రాండ్ విషపూరి తమైన ఈ మద్యాన్ని బెల్ట్ షాపుల ద్వారా విచ్చలవిడిగా అమ్ముతూ వస్తున్నారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, భారీ ఎత్తున పాల్గొని ప్రచారం నిర్వహించారు.

చెక్‌పోస్టులో తనిఖీలు

ప్రజాశక్తి-సంగం

సంగం చెక్ పోస్ట్ వద్ద ఎన్నికల్లో భాగంగా ఏర్పాటు చేసిన పోలీస్ తనిఖీ కేంద్రాన్ని ఆర్‌డిఒ మధులత, డిఎస్‌పి కోటా రెడ్డి పరిశీలించారు.పలు వాహనాలను ఆపి తనిఖీ చేశారు.ఈ క్రమంలో నెల్లూరు నుండి విరువూరు వైపు వెళ్తున్న కారు ను ఎస్ఐ నాగార్జున రెడ్డి తనిఖీ చేయగా కారు లో ఎటువంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న లక్షా 48 వేల రూపాయల నగదు స్వాదీనం చేసుకుని సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రజలు 50 వేలకు మించి నగదు తీసుకెళ్లకూడదన్నారు.50 వేలకు మించి నగదు తరలిస్తే సరైన పత్రాలు చూపించాలని తెలిపారు.





కోవూరులో పోతిరెడ్డిపాళెంలో టిడిపిలో పలువురు చేరిన దృశ్యం

టిడిపిలోకి పలువురు చేరిక

ప్రజాశక్తి-విడవలూరు

కోవూరు మండలం, పోతిరెడ్డి పాలెం గ్రామంలో వైసిపికి గండి పడింది. మొన్న హైటెక్ ఫార్మ అధినేత నలుబోలు వెంకటరమణారెడ్డి సుబ్బారెడ్డి స్నేహితుడు సంధాని బాషా వైసీపీని వీడి తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం తిరుమూరు అశోక్ రెడ్డి నాయకత్వంలో ఎస్‌కె సంధాని బాషా సారథ్యంలో కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నివాసంలో ముస్లిం మైనార్టీ 20 కుటుంబాలు వైసీపీ వీడి తెదేపా తీర్థం పుచ్చుకున్నారు కార్యక్రమంలో తెదేపా మండల కార్యదర్శి పోతిరెడ్డి పాలెం ఎంపీటీసీ సభ్యులు యద్దలపూడి నాగరాజు, మాజీ సర్పంచ్ అంగిరేకుల కష్ణ ప్రసాద్, జీవి నాగరాజు, వహీద్ తదితరులున్నారు.

ప్రజాశక్తి-విడవలూరు

కొడవలూరు మండలంలో వైసీపీకి షాక్ తగిలింది. పలువురు ముఖ్య నాయకులు.. వైసిపి నుంచి టిడిపిలోకి చేరారు. నెల్లూరు పార్లమెంట్ ఎన్డీఏ కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో పెమ్మారెడ్డిపాళెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 50 మంది వైసిపి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వారందరికి పసుపు కండువాలు కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిడిపిలో చేరిన వారు మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యేగా ప్రశాంతి రెడ్డిని, నెల్లూరు పార్లమెంట్ సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విజయం కోసం కషి చేస్తామన్నారు. సేవా దృక్పదం కలిగిన వేమిరెడ్డి దంపతుల విజయం జిల్లా అభివృద్ధికి సూచకమన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-విడవలూరు

కోవూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . విడవలూరు మండల కేంద్రంలో ఎన్నికల కార్యాలయం శుక్రవారం ప్రారంభించారు. టిడిపితో పాటు మిత్ర పక్ష జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మిత్రపక్షాలైన టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పరస్పర సమన్వయంతో ఐకమత్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఇకపై కోవూరులో అవినీతి రహిత వివాద రాజకీయాలు చూస్తారన్నారు. కోవూరు ఎమ్మెల్యేగా తనను నెల్లూరు ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించేందుకు కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

అభివృద్ధి చేసి చూపిస్తా

ప్రజాశక్తి-విడవలూరు

మండలంలోని వావిళ్ళ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టిడిపి అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి టీడీపీతో పాటు మిత్రపక్ష జనసేన, బిజెపి కార్యకర్తలు శుక్రవారం అఖండ స్వాగతం పలికారు. అవినీతితో పాటు నాయకుల నిర్లక్ష్యం గ్రామాల్లో అభివృద్ధికి ఆటంకమైందన్నారు. చంద్రబాబు ని ముఖ్యమంత్రి చేసుకుంటే ఇసుక కొనాల్సిన అవసరం లేదని మన ప్రభుత్వం రాగానే ఉచితంగా ఇసుక దొరుకుతుందన్నారు. సమాజంలోని అన్ని వర్గాల వారికీ సంక్షేమ ఫలాలు అందివ్వడంలో చంద్రబాబు నాయుడు కి ఎవరూ సాటి రానన్నారు. మీరందరు ఆశీర్వదించి నన్ను అసెంబ్లీకి పంపిస్తే రానున్న అయిదేళ్లలో సమస్యల రహిత కోవూరు నియోజకవర్గంగా మారుస్తానన్నారు. గ్రామీణ ప్రాం తాలలో మెరుగైన విద్య, వైద్యం, ఉపాధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బెజవాడ గోవర్ధన్ రెడ్డి, వంశీ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దృశ్యం



జంతు ప్రేమికుడు..!

నెల్లూరు నగరంలోని సంతపేటలోని ములుమూడి బస్టాండ్ వద్ద ప్రతి రోజూ శునకాలకు ఆహారం అందజేస్తున్న దృశ్యం

దళితుల సాగు భూమిని ఇళ్ల స్థలాలకు కేటాయించొద్దు

ఆర్‌డిఒకు సిపిఎం రూరల్ కమిటీ వినతి



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ మండలం ఆమంచర్ల పంచాయతీ మన్నవరపాడులో 40 ఏళ్ళుగా దళితులు సాగు చేసుకుంటున్న 3ఎకరాల పంట భూమిని ఇళ్ల స్థలాలకు ప్రభుత్వం కేటాయించడాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆర్‌డిఓకు వినతిపత్రం అందజేసింది. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్ర మంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు ,సిపిఎం రూరల్ మండల కార్యదర్శి ఆలూరి తిరుపాలు మాట్లాడారు. గత 40 ఏళ్లుగా మన్నవరపాడు గ్రామంలో సర్వే నంబర్ 93 లో మూడు ఎకరముల మెట్ట భూమిని 4 దళిత కుటుంబాలు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారయన్నాఉ. ఆ కుటుంబాలకు చెందిన బిరుదోలు ధనమ్మ భర్త లేనందున ఒంటరి మహిళ ప్రస్తుతం సాగుచేసుకుంటుందన్నారు. 20 రోజుల కిందట గ్రామ విఆర్‌ఓ రవి శేఖర్, వైసిపి నాయకులు కొమ్మి శివాజీ, డేగ గంగయ్య, వలంటీర్ సయ్యద్ బాబు ఆ పొలంలో ప్లాట్లు వేసి వలంటీర్లకు పంపిణీ చేశారన్నారు. సర్వే చేస్తున్న సమయంలో పంట సాగుబడి చేసుకుంటున్న ఒంటరి మహిళ వెళ్లి అడిగితే బెదిరింపు చర్యలకు పాల్పడటమే కాకుండా పోలీసు కేసు సైతం బనాయించి భయాందోళనలకు గురి చేశారన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ విఆర్‌ఓ దగ్గరుండి పనులు చేయించడం సరికాదన్నారు.ఆ పనులను తక్షణమే నిలిపివేసి సదరు భూమిని ఒంటరి మహిళ అయినా బిరుదోలు ధనమ్మ పంట సాగుబడి చేసుకొనేలా అనుమతులు ఇవ్వాలని కోరారు. పంట భూమిని ప్లాట్లుగా పెట్టే ప్రతి పాదనను విరమించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్, ఆవాజ్ జిల్లా నాయకులు ఎస్‌కె గౌస్‌పీర్, సిపిఎం మండల కమిటీ సభ్యులు గుంటి నాగరాజు, శ్రీపతి వెంకయ్య, గ్రామస్తులు గుంటి వెంకటేశ్వర్లు ,గుంటి శ్రీనివాసులు, గుంటి వెంకటసుబ్బయ్య ,యాకశిరి. శ్రీనివాసులు, గుంటి కళ్యాణ్, గుంటి బుజ్జమ్మ, బిరుదోలు ధనమ్మ, గుంటి కష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

లింగనిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-నెల్లూరు : లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, చేసిన వారిపై పిసిపిఎన్‌డిటి యాక్టును అనుసరించి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య పేర్కొన్నారు. శుక్రవారం జిల్లాలో పిసిపిఎన్‌డిటి యాక్టు అమలుపై జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించారు. డిఎంఅండ్‌హెచ్‌ఓ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 15 వైద్య బృందాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ బృందాలు విస్తృత స్థాయిలో తనిఖీలు చేస్తు న్నాయని, తనిఖీలు చేసే సమ యంలో పిసిపిఎన్‌డిటి యాక్టుకు విరుద్ధంగా వ్యవహరి స్తున్నట్లు గుర్తించిన యడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనం తరం జిల్లా మెడికల్ బోర్డు సమావేశం నిర్వహించారు.డిఎల్‌ఎసి, డిఎంబి సభ్యులు డాక్టరు గీతాలక్ష్మి, డాక్టరు రామకిషోర్, డాక్టర్ సిహెచ్ కిరణ్, బి.శ్రీనివాసరావు, డిప్యూటీ డెమో కనకరత్నం, జె.శ్రీనివాసరావు, కవితారెడ్డి , ఎన్‌జిఓ ప్రతినిధులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఎంపి విజయసాయిరెడ్డి

ఆర్‌ఎంపి, పిఎంపిల సమస్యలు పరిష్కరిస్తాం..

ప్రజాశక్తి-కందుకూరు : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆర్‌ఎంపిలు చేస్తున్న సేవలు అభినందనీయమని వైసిపి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. కందుకూరు గాయత్రి కళ్యాణ మండపంలో శుక్రవారం మెడికల్ ప్రాక్టీషనర్స్ వెల్ ఫేర్ అసోసియేషన్ నేతత్వంలో గ్రామీణ వైద్యులుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి, స్థానిక ఎంఎల్‌ఎ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదమ్ పాల్గొన్నారు. విజయసాయిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సామాన్య ప్రజలకు వైద్యం అందిస్తున్న ఆర్.ఎం.పి,పి.ఎం.పిల సేవలు అభినందనీయమన్నారు. ఎంబిబిఎస్, ఉన్నత చదువులు చదివిన డాక్టర్లు గ్రామాలలో పనిచేసేందుకు ఆశక్తి చూపరని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆర్.ఎం.పి ,పి.ఎం.పిలు గ్రామీణ ప్రాంత డాక్టర్లగా గుర్తింపు పొందారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్.ఎం.పిలు,పి.ఎం.పిలకు శిక్షణ ఇచ్చి వారికి సర్టిఫికేట్ ఇచ్చే అంశంపై కేంద్రం,జాతీయ వైద్య మండలి దష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ స్వర్గీయ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామీణ వైద్యులకు శిక్షణనిచ్చి వైద్యులుగా గుర్తుపునిచ్చారన్నారు..మెడికల్ ప్రాక్టీషనర్స్ వెల్ ఫేర్ అసోసియేషన్ పరిధిలోని ఆర్.ఎం.పి,పి.ఎం.పిలు పాల్గొన్నారు.

ఆలయానికి వైసిపి అభ్యర్థుల విరాళంరూ. 65 లక్షలు

కందుకూరు గ్రామదేవత శ్రీ అంకమ్మ తల్లి ఆలయానికి నెల్లూరు పార్లమెంటు వైసిపి అభ్యర్థి విజయసాయి రెడ్డి రూ. 40 అమ్మవారి బంగారు కిరీటానికి , ఎంఎల్‌ఎ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ రూ. 25 లక్షల విరాళాన్ని అంకమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆలయ నిర్మాణ కమిటీ తరఫున, శ్రీ అంకమ్మ తల్లి భక్తుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.

పోలీసుల కవాతు

ప్రజాశక్తి-నెల్లూరు :సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలలో కేంద్ర సాయుధబలగాలు(సిఐఎస్‌ఎఫ్), స్థానిక పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్(పోలీసు కవాతు) నిర్వహించారు. ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ ఆదేశాల మేరకు చిన్నబజారు, టిపి గూడూరు, కొండాపురం, ఆత్మకూరు, కందుకూరు పోలీసు స్టేషన్ల పరిధిలో శుక్రవారం ఆయా పోలీసు స్టేషన్ల సిఐల పర్యవేక్షణలో ప్లాగ్‌మార్చ్ నిర్వహించారు. పోలీసు ఉన్నతా ధికారులు మాట్లాడుతూ ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా ఓటర్లకు ధైర్యం, చైతన్య వంతులను చేయుటకు ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం చేపట్టామన్నారు. పలు పోలీసు స్టేషన్ల



పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, తదితర ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించామన్నారు. కవాతు ముఖ్య ఉద్దేశ్యం ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా విని యోగిం చుకోనే విధంగా ప్రజలను చైతన్య పరచడమేనన్నారు.

ర్యాండమైజేషన్ పూర్తి

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ నిర్వహించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్ శంకరన్ హాలులో ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ ప్రక్రియను రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పూర్తి చేశారు.

ఇంటర్ ఫలితాలలో.. 'కృష్ణ చైతన్య' విజయకేతనం

నెల్లూరు డెస్క్:ఇంటర్ 2024 జూనియర్, సీనియర్ ఇంటర్ ఫలితాల్లో విష్ణు చైతన్య విద్యార్థులు అన్ని గ్రూపుల్లోనూ అద్భుత ప్రతిభ కనబరిచారని ఆ కళాశాల డైరెక్టర్లు వెల్లడించారు. జూనియర్ ఎంపిసి విభాగంలో బి తేజస్వి 470 మార్కులకు గానూ 464 మార్కులు సిహెచ్ తన్వి రెడ్డి 464 మార్కులు సుధా లాస్య 464 మార్కులు సాధించి స్టేట్ టాపర్‌గా నిలిచారని తెలిపారు. వి.వి. రుద్రాక్ష 463 మార్కులు యజ్ఞ శ్రీ 462 మార్కులు సాధించిందన్నారు. జూనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో ఎం స్రవంతి 440 మార్కులకు కాను 432 మార్కులు సాధించి టాపర్గా నిలిచిందన్నారు.

జూనియర్ ఎంఇసి విభాగంలో : బి లోకేశ్వరి 500 మార్కులకు 480 మార్కులతో టాపర్‌గా నిలిచిందన్నారు. జూనియర్ సిఇసి విభాగంలో ఎం. సాయి, మేఘన 500 మార్కులకు 483 మార్కులతో జిల్లా టాపర్‌గా నిలిచింది సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎస్ .కే .ఖాదర్ మస్తాన్ 1000 మార్కులకు 989 మార్కులు సాధించి స్టేట్ టాపర్గా నిలిచారన్నారు. సనా ఫాతిమా 987మార్కులు, సుమనస్విని 985 మార్కులు పి.వి. సాయి సుహాన్ 984 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారన్నారు. స్నేహపుల్లవి 982 మార్కులు, పి నిఖిల 980 మార్కులు ధరణి 981 మార్కులు పర్దీన్ 981 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 460 మార్కులకు పైన 22 మంది విద్యార్థులు 450 మార్కులకు పైన 71 మంది విద్యార్థులు సాధించారన్నారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో 980 మార్కులకు పైన 15 మంది విద్యార్థులు 970 మార్కులకు పైన 49 మంది విద్యార్థులు సాధించారన్నారు. నెల్లూరు జిల్లాకే పరిమితమైన కష్ణ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంతటి అద్భుత ఫలితాలు సాధించడం గర్వంగా ఉందని విద్యా సంస్థల డైరెక్టర్లు డాక్టర్ ఆర్ వి కష్ణారెడ్డి తెలిపారు అన్ని గ్రూపుల్లోను మంచి ఫలితాలు సాధించారని డైరెక్టర్ రానా ప్రమోద్ రెడ్డి తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు డైరెక్టర్లు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. జూనియర్ కళాశాల శిరీష్ బాబు అకాడమీ రామ్ గోపాల్ రెడ్డి అడ్మిన్ రమేష్ డిగ్రీ కళాశాల అడ్మిన్ రామాంజనేయులు రెడ్డి ఉన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్లు

ఇంటర్ ఫలితాల్లో 'ఆదిత్య' విద్యార్థుల హవా

నెల్లూరు డెస్క్ :ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఆదిత్య విద్యార్థులు జిల్లా స్థాయిలో సత్తాచాటారు. మంచి ఉత్తీర్ణతా శాతాన్ని సాధించారు. అత్యధికమంది అత్యధిక మార్కులను సాధించి కళాశాల ప్రతిష్ట పెంచారని ఆ కళాశాల కర స్పాండెంట్ తానిపర్తి వెంకటరెడ్డి తెలిపారు. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థుల వివరాలు ఆయన వెల్లడించారు.

సీనియర్ ఇంటర్‌లో : ఎంపిసి విభాగంలో ఏ పావని 987/1000, జి సాయి వైష్ణవి 985/1000, జి.వాని 979/1000 మార్కులు సాధించారని తెలిపారు. బైపిసి లతో వి కిరణ్ చాంద్ 942/1000, ఎస్కే ఆసిఫా 934/1000, సీనియర్ సిఇసి విభాగంలో ముష్కాన్ 979/1000, బిఎన్‌ఎస్ ప్రణవి 921/1000 సాధించారన్నారు.



జూనియర్ ఇంటర్ : ఎంపిసిలో ఏ మాధవరెడ్డి 461/470, పి గౌతంరెడ్డి 459/470, జి అభిరామ్ 459/470. వాయిలి యశస్వినీ) 457/470, ఇందాల వాని 456/470, కొళాయి దీక్షిత 456/470 సాధించారన్నారు. బైపిసిలో షేక్ సల్మా భాను 426/440, కె కీర్తి ప్రియా 405/440 సిఇసిలో వై మహిత 485/500, కె .భాను ప్రకాష్ 452/500 మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎం కష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ ఎ శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస రావు, పుల్లయ్య, అంకయ్య, దిలీప్ మంచి ప్రతిభకనబిరిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులు సిబ్బందికి అభినందనలు తెలిపారు.

సత్తాచాటిన 'విశ్వసాయి' విద్యార్థులు

ఇంటర్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు అత్యుత్త తతమ ఫలితాలు సాధించారని విశ్వసాయి కళాశాల డైరెక్టర్లు వెల్లడించారు. ఆ వివరాలను వారు వెల్లడించారు.

జూనియర్ ఇంటర్‌లో.. యం.పి.సి. లో 470 మార్కులకు గానూ 465 జి. చరిత, 465 సిహెచ్. సాయి రూపేష్ , 465 యస్. విజయ రాముడు 465 జి. లిఖిత సాధించారన్నారు. **బై.పి.సి.లో** 440 మార్కులకు గానూ 435 శ్రావ్యా రెడ్డి 435, షేక్ శమీర్ 434, షేక్. రిజ్వాన్, 434 ఎం లాలస, మార్కులు సాధిం చార న్నారు.

ఎంఇసిలో : 500 మార్కు లకు గానూ 477 షన్మక్ లోకజిత్ సాధించారన్నారు.

సీనియర్ ఇంటర్‌లో.. యం.పి.సి. లో 1000 మార్కులకు గానూ 985 ఇ. వెంకట లక్ష్మీ. 985 జి. మధు సూదన్ 984 ఎం వేదాంత్ కుమార్ 983 బి. లోకేష్ మార్కులు సాధిం చారన్నారు.

బై.పి.సిలో 1000 మార్కులకు గానూ 990 వి. భాషిత 987 డి. ఆష్మిత, 986 ఎం యశ్వంత్ కుమార్ 986 వై. గురుచంద్రిక సాధించారన్నారు.

